www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
09 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:332

# విశాల భారతి

తెలుగు దినపత్రిక






VASAVI GROUP
You dream. We deliver.

## THE EPITOME OF LUSH & LUXE

# VASAVI SAROVAR

KUKATPALLY - HITEC CITY

TS RERA NO. P02200006766





## CLUB VASAVI

**96,660** Sqft.
**3 Clubhouses**

| CELEBRATIONS | GAMES & FITNESS | LIFESTYLE |
| --- | --- | --- |
| Business Lounge | Gym | Super Market |
| Party Lawn | Meditation & Yoga | Clinic & Pharmacy |
| Multipurpose Halls | Indoor Games | Spa & Salon |
| Swimming Pool | Shuttle Court | Creche |


## 100+ WORLD CLASS AMENITIES



RECEPTION


GYM


KIDS PLAY AREA



THEATRE


YOGA & MEDITATION HALL


SWIMMING POOL

## LOCATION MAP

MAP NOT TO BE SCALED




## LOCATION HIGHLIGHTS

| 3 MIN. | 5 MIN. | 10 MIN. |
| --- | --- | --- |
| Moosapet Metro Station | Jubilee Hills | Novotel – Shilparamam |
| Asian Cinema | Sarath City Mall | KIMS – Hitex |
| D-Mart | Nexus Mall – Lulu Mall | Cyber Tower |
| Vishal Mega Mart | JNTU – Omini Hospital | Yashoda Hospital |
| Restaurant & Bar | Ankura Hospital | Hitech MMTS Station |

### VASAVI GROUP dives into Hyderabad's environmental growth with LAKES ADOPTION



SRI YERRAM VIJAY KUMAR
Chairman & MD, Vasavi Group
and SRI RAJIV KUMAR AGARWAL
Vice Chairman, Vasavi Group
Receiving a copy of the MOU signed for
DEVELOPMENT OF LAKES IN HYDERABAD UNDER CSR
From SRI K. T. RAMA RAO
Hon'ble Minister for Municipal Administration & Urban Development, Telangana State

KOMATI KUNTA CHERUVU – Bachupally | CHINNA MAISAMMA CHERUVU – Kukatpally | MUNDI KUNTA – Hitec City

+91 90191 00099 | www.thevasavigroup.com |

SALES OFFICE : VASAVI GROUP, 1st Floor, North End, Opp. Park Hyatt, Road No. 2, Banjara Hills, Hyderabad

SCAN TO DOWNLOAD BROCHURE

**Disclaimer:** This advertisement does not constitute an offer and / or acceptance and / or contract and / or agreement and / or transaction and/or any intention thereof and / or a disclosure under any statute of any nature whatsoever. The pictorial/other representation herein, the layout, number of buildings / towers / wings / structures, facilities and amenities are merely creative imagination and an Architect's impression and are only indicative. Actual product may vary / differ from what is indicated herein. The photograph contained herein may be stock/standard photography used for the purpose and have been taken at a location other than the project site and are used to indicate a conceptual lifestyle. **All norms, requirements pertaining to the environment, Fire Services, GHMC Rules and Regulations have been adhered to while designing the property.**

www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
09 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:332

# విశాల భారతి

తెలుగు దినపత్రిక




## జో బైడెన్ స్టేప్ 'ఇన్'డియా

- నేడే జీ20 శిఖరాగ్ర సదస్సు ....అగ్రనేతల రాక
- ఘన స్వాగతం పలికిన కేంద్ర విదేశాంగశాఖ సహాయమంత్రి వీకే సింగ్
- ప్రధానితో భేటీ అయిన అగ్రరాజ్యాధినేత

4 లో



### కొంగర్‌కలాన్ సభను

## సక్సెస్ చేయాలి

**కాంగ్రెస్‌నేత, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

- హోంగార్డు ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ధ్వజం
- తన ఎమ్మెల్యే టికెట్ త్యాగానికి సిద్ధమని పునరుద్ఘాటన
- 15 గంటల కరెంట్‌పై మంత్రి హరీశ్‌రావుకు సవాల్
- తనకు కాంగ్రెస్‌పార్టీపై ఎలాంటి అసంతృప్తి లేదు
- అధికారంలోకి వచ్చి తీరుతామని ధీమా

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** ఈ నెల 16, 17 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే సమావేశాల అనంతరం కొంగర్ కలాన్‌లో ఏర్పాటు చేయనున్న కాంగ్రెస్ సభను సక్సెస్ చేయాలని ఆ పార్టీ స్టార్‌క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. సోనియాగాంధీ హాజరయ్యే సభకు తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్‌శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కర్ణాటక లో మాదిరి తెలంగాణలో సోనియాగాంధీ ఐదు గ్యారెంటీ పథకాల ప్రకటన చేస్తారని తెలిపారు. శుక్రవారం సిద్ధిపేటలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. నాలుగు కోట్ల ప్రజల కోసం సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే, నాలుగు కుటుంబాలు బాగుపడ్డాయని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబ పాలనలో బంగారు తెలంగాణ బతకలేని తెలంగాణగా మారిందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌ప్రభుత్వం ఇచ్చే రూ. 4వేల పెన్షన్ కాంగ్రెస్ హయాంలో రూ. 400 సమానం అని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్‌రాష్ట్రం పేరు మీద రూ. 5 లక్షల కోట్ల అప్పు చేశారని విమర్శించారు.

**హోంగార్డు -రవీందర్ ది ముమ్మాటికి హత్యే..**

హోంగార్డు రవీందర్‌ది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని కోమటిరెడ్డి ఆరోపించారు. హోమ్ గార్డు రవీందర్ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ. 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్‌చేశారు. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. హోంగార్డు లను ప్రభుత్వ

..మిగతా |4| లో

> బీఆర్ఎస్ కు బీజేపీ సరెండర్ అయ్యిందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీలో పోరాడేవాళ్లకు గౌరవం లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు కేసులు పెట్టడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇంత అవినీతి జరుగుతుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ బీజేపీ ఒక్కటేననడానికి ఇదే పెద్ద నిదర్శనమని చెప్పారు. తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. అధికార పార్టీకి నువ్వు బీ టీమ్ అంటే... నువ్వు బీ టీమ్ అంటూ... ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా ఈ పంచాయతీ నడుస్తోంది. బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ అంటూ కాంగ్రెస్ ఆరోపిస్తే... కాదు కాదు... బీఆర్ఎస్‌కు కాంగ్రెస్సే బీటీమ్ అంటూ బీజేపీ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. తాజాగా.. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మరోసారి బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అంటూ కౌంటర్ ఎటాక్ చేశారు. అందుకు టికెట్ పంపిణీని ఉదాహరణగా చూపుతున్నారు టీపీసీసీ చీఫ్.



# బీఆర్ఎస్‌కు బీజేపీ సరెండర్

## బీజేపీలో పోరాడేవాళ్లకు పదవుల్లేవు

- బీఆర్ఎస్ నేతలపై ఈడీ, సీబీఐ కేసులు లేవు
- రెండు పార్టీలు ఒప్పందాలు చేసుకున్నాయి
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో బీఆర్ఎస్‌తో కొట్లాడే వారికి బీజేపీ పదవులు ఇవ్వలేదని... కొత్త వాదన తెరపైకి తెచ్చారు రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ ఒకరికొకకు సహకరించుకుంటున్నారనే దానికి ఇదే ఉదాహరణ అని చెప్తున్నారు. ఆర్మూర్‌లోనే కాదు... ఈ పరిస్థితి రాష్ట్రమంతా ఉందని అంటున్నారు. బీజేపీ.. కేసీఆర్ దోపిడీని బలపరుస్తోందని విమర్శించారు రేవంత్‌రెడ్డి. ఒకరికొకకు సహకరించకపోతే... రాష్ట్రాన్ని దోచుకుంటున్న బీఆర్ఎస్‌పై..

..మిగతా |4| లో



## అప్రూవర్ గా మారిన మాగుంట శ్రీనివాసరెడ్డి

- ఇప్పటికే అప్రూవర్ గా మారిన ఆయన కుమారుడు రాఘవ
- లిక్కర్ స్కామ్ కేసులో కీలక మలుపు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి అప్రూవర్‌గా మారారు. ఇప్పటికే ఈ కేసులో మాగుంట శ్రీనివాస్ రెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి, అరబిందో సంస్థ యజమాని శరత్ చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారారు. మాగుంట శ్రీనివాస్ రెడ్డి ప్రమేయంపైన ఆరోపణలు రాగా ఆయన కూడా ఇప్పుడు అప్రూవర్‌గా మారారు. ఈ స్కాంకు సంబంధించి ఆయన ఈడీకి కీలక విషయాలు వెల్లడించినట్టు చెబుతున్నారు.

ముఖ్యంగా ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సంబంధించిన అంశాలను ఆయన వెల్లడించారని ప్రచారం జరుగుతోంది. ఢిల్లీ లిక్కర్ వ్యాపారంలోకి అడుగుపెట్టడానికి ముందు తాను కేజ్రీవాల్‌ను కలిశానని... ఆయన సలహా మేరకే అక్కడ వ్యాపారంలోకి దిగినట్టు మాగుంట వెల్లడించారు. కొందరు నేతలకు ముడుపుల అందజేతకు సంబంధించిన వివరాలనూ మాగుంట ఇచ్చినట్టు చెబుతున్నారు.

ముడుపులు అందజేసిన సౌత్ గ్రూప్‌లో మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారుడు రాఘవరెడ్డి, శరత్ చంద్రారెడ్డి కీలక పాత్ర పోషించారన్నది ప్రధాన అభియోగం. వారు ముగ్గురు ఇప్పుడు అప్రూవర్‌గా మారారు. జీ20 సమావేశాలు ముగిసిన తర్వాత ఈ కేసులో కీలక పరిణామాలుంటాయని సమాచారం.

## హామీల అమలులో విఫలమైన కేసీఆర్

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- తొమ్మిదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- పోటీ పరీక్షలను కూడా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి




**తెలంగాణ బ్యూరో,విశాల భారతి:** కేంద్ర నిధుల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం కావాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తొమ్మిదేళ్ల కాలంలో కేసీఆర్ సర్కార్ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని పార్టీ రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, ఇంఛార్జిల సమావేశంలో కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేయటంలో కేసీఆర్ విఫలమయ్యారని తెలిపారు. పోటీ పరీక్షలను కూడా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం.. కేసీఆర్ సర్కార్ అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇంఛార్జిల

..మిగతా |4| లో

### ఒకేసారి 9 వైద్యకళాశాలల

## ప్రారంభోత్సవం..

- ఘనంగా నిర్వహించాలని మంత్రి కేటీఆర్ ఆదేశం
- 20 వేల మందితో ర్యాలీ నిర్వహించాలి
- ప్రజలకు కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను వివరించాలి
- ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో కేటీఆర్ టెలీకాన్ఫరెన్స్



**తెలంగాణ బ్యూరో,విశాల భారతి:** తెలంగాణలో తొమ్మిది వైద్య కళాశాలల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని.. 20 వేల మందితో ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ నెల 15న జనగాం, నిర్మల్, కామారెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల, కుమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఒకేసారి 9 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకచోట కళాశాలను ప్రారంభిస్తారని, కామారెడ్డి ప్రారంభోత్సవంలో మంత్రి హరీశ్‌రావు

..మిగతా |4| లో

## ఖమ్మం కారులో కయ్యం..

- ఇలాగే చేస్తే గుణపాఠం తప్పదు
- సిట్టింగ్ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ఎదురుదాడి
- ప్రభుత్వ పథకాల పంపిణీలో కూడా అన్యాయం
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై పరోక్షంగా విమర్శలు
- పువ్వాడ డౌన్‌డౌన్ అంటూ కార్యకర్తలు నినాదాలు

4 లో





## కుటుంబ పాలనలో తెలంగాణ బంధీ

- కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి
- ఎమ్మెల్యేగా గెలిపిస్తే జీతం కూడా అభివృద్ధికే ఖర్చు చేస్తానని వెల్లడి

4 లో



## వితంతులకు పింఛన్ ఇచ్చినంకనే ఎన్నికలకు వెళ్లాలి...

- సీఎం కేసీఆర్‌కు ఈటల సవాల్
- బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలతో విస్తృత సమావేశం
- ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం

4 లో



# కుటుంబ పాలనలో తెలంగాణ బంధీ

- కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి
- ఎమ్మెల్యేగా గెలిపిస్తే జీతం కూడా అభివృద్ధికే ఖర్చు చేస్తానని వెల్లడి

**పాలకుర్తి, విశాల భారతి :** నీళ్లు, నిధులు నియామకాలు అనే నినాదంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ పాలనలో నలిగిపోతోందని కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఫైర్ అయ్యారు. పాలకుర్తి మండలం శివమ్ గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ కుటుంబంలో నలుగురికి ఉద్యోగాలు వచ్చాయి తప్పా.. ఉద్యమించిన యువత నిరుద్యోగులుగా మిగిలారన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఫస్ట్‌ఇయర్‌లోనే 2 లక్షల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఝాన్సీరెడ్డి చెప్పారు. యువత కోసం యూత్ కమిషన్ ఏర్పాటు చేసి పది లక్షల మంది కి రుణాలు అందజేస్తామన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ , స్కాలర్‌షిప్స్ అందజేస్తామన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తరువాత తనకు వచ్చే జీతాన్ని కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తానని వెల్లడించారు. అధికార పార్టీ నాయకులు ఎలాంటి భయభ్రాంతులకు గురిచేసినా కార్యకర్తలు ఎవరూ భయపడొద్దన్నారు. అందరికీ తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు.

# జో బైడెన్ స్టెప్ 'ఇన్'డియా

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ మొట్ట మొదటి సారి ఇండియాలో పాదం మోపారు. జీ20 సదస్సులో పాల్గొనేందుకు ఆయన మనదేశం వచ్చారు. అగ్రరాజ్యాధినేతకు భారత్ ఘన స్వాగతం పలికింది. కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి జనరల్ వీకే సింగ్ ఆయనకు స్వాగతం పలికారు. ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో బైడెన్‌తో పాటు అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. జో బైడెన్ నేరుగా ప్రధాని నివాసానికి వెళ్లి మోదీతో భేటీ కానున్నారు. ఇరుదేశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇరువురు నేతలు పలు అంశాలపై చర్చించనున్నారు. జేఈ జెట్ ఇంజిన్ ఒప్పందం, అమెరికా నుంచి ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలు, 5జీ, 6జీ స్పెక్ట్రమ్, క్లిష్టమైన అధునాతన సాంకేతికతల అభివృద్ధికి పరస్పర సహకారం, అణురంగంలో పురోగతి తదితర అంశాలపై ఇద్దరు నేతలు కూలంకషంగా చర్చించనున్నట్లు అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ ఇది వరకే మీడియాకు వెల్లడించారు. ద్వైపాక్షిక భేటీ పూర్తయిన తర్వాత ఐటీసీ మౌర్యాలో జో బైడెన్ బస చేయనున్నారు. ఇక్కడ అన్ని ఫ్లోర్లను ఇప్పటికే అమెరికా సీక్రెట్ సర్వీస్ కమాండోలు తమ అధీనంలోకి తీసుకున్నారు. ఈ హోటల్ 14 వ అంతస్తులో బైడెన్ బస చేసే గది ఉంది. ఆ ఫ్లోర్ చేరడానికి ప్రత్యేకంగా లిఫ్ట్ కూడా ఏర్పాటు చేశారు. మొత్తం ఈ హోటల్లో 400 గదులను అతిథుల కోసం బుక్ చేశారు. జో బైడెన్ సతీమణి, అమెరికా ప్రథమ మహిళ జిల్ బైడెన్ ఇటీవల కొవిడ్ బారిన పడిన విషయం తెలిసిందే. దీంతో ఆయన భారత్ పర్యటనకు రావడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే సోమవారం బైడెన్ కొవిడ్ పరీక్షలు చేయించుకోగా వైరస్ నెగెటివ్‌గా తేలింది. మంగళవారం మరోసారి టెస్టులు చేయగా.. మళ్లీ నెగెటివ్‌గానే నిర్ధారణ అయ్యింది. దీంతో బైడెన్ పర్యటనలో ఎలాంటి మార్పు ఉండబోదని శ్వేతసౌధం ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారమే భారత్‌లో జరిగే జీ20 సదస్సుకు బైడెన్ హాజరవుతారని స్పష్టం చేసింది.

# కొంగర్‌కలాన్ సభను సక్సెస్ చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారన్నారు. అన్ని విషయాలలో కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. 'కేసీఆర్‌డబ్బుల మీద ఆధారపడితే, మేము ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తాం' అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్‌ను ఎవ్వరూ నమ్మే పరిస్థితి లేదని, పార్లమెంట్ సమావేశాల్లో జమిలి ఎన్నికలు అనే చర్చ వస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా బీసీ బంధుతెచ్చి, బీఆర్ ఎస్ నాయకులు తప్ప ఎవరికి ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ దుకాణం బంధు కావడానికి, అన్ని బందు లు పెట్టారని ఎద్దేవా చేశారు. 'సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని కేసీఆర్ చెప్పారు. ఆ గౌరవం ఉంటే బీఆర్ఎస్ పెట్టే మీటింగ్ బందు పెట్టుకోవాలన్నారు. కెసిఆర్ డబ్బులను నమ్ముకొని రాజకీ యాలు చేస్తున్నాడని, దళితబంధు, బిసి బంధు, ఇండ్లు బీఆర్ ఎస్ నాయకులకు తప్ప, పేద ప్రజలకు ఇవ్వడం లేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

**'కోమటిరెడ్డి'కి పదవి అనేది చిన్నది..**

'కోమటిరెడ్డి కి పదవిఅనేది చిన్నది అని మంత్రి పదవినే పక్కన పెట్టిన వ్యక్తిని' అని వెంకట్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. సమీకరణాల దృశ్య గెలుపు గుర్రాలకే టికెట్స్ ఇస్తామన్నారు. 65 శాతం ఉన్న బీసీలకు 3 మంత్రి పదవులు ఇచ్చారు. రెడ్డిలకు 8మంత్రి పదవులు ఇచ్చారు. ఈటెల పై కోపంతో 12 శాతం మంది ఉన్న ముదిరాజులకు టికెట్ ఇవ్వలేదు. తాను పదవులు ఆశించే వ్యక్తిని కానని అవసరమైతే తన నల్లగొండ టికెట్ ఇతరులకు ఇవ్వమని చెప్తానన్నారు. తాను బ్రతికేదే తెలంగాణ ప్రజల కోసమన్నారు. కేసీఆర్ ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరన్నారు. కేసీఆర్ కు అహంకారం పెరిగిపోయిందని ఫైర్‌అయ్యారు. తెలంగాణ లో ఎక్కడ కూడా కరెంట్ 24 గంటలు ఇస్తలేరని, లాగ్ బుక్ లను తాను చెక్ చేశాక తెలంగాణ సమాజానికి ఈ విషయం బయట పెట్టానన్నారు. 10 సంవత్సరాలు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. తనకు పార్టీపై ఎలాంటి అసంతృప్తి లేదని అదంతా మీడియా సృష్టే అన్నారు. సీనియర్ నాయకులంతా కలిసి పని చేసి కాంగ్రెస్ ను అధికారంలోకి తెస్తాం అన్నారు. మంత్రి హరీశ్ రావుకు తాను సవాల్ చేస్తున్నానని 15 గంటల కరెంట్ ఉన్నట్లు నిరూపిస్తే ఎంపీ పదవికి రాజీనామా చేస్తా'.. ఆయన రాజీనామా చేయకున్నా ప్రజలకు క్షమాపణ చెప్పేందుకు సిద్ధమేనా అని కోమటిరెడ్డి సవాల్‌విసిరారు.

# ఖమ్మం నగరానికి మరోసారి నిధుల వరద

**-రూ. 100 కోట్లు నిధుల కేటాయింపు**

**హైదరాబాద్,విశాల భారతి:** రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా పువ్వాడ అజయ్‌కుమార్ నాలుగేళ్ల పదవీకాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఖమ్మం నగరానికి మరోసారి నిధుల వరద పారించారు. ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ. 100 కోట్ల నిధులు కేటాయించారు. నిధుల కేటాయింపునకు సంబంధించిన జీవో కాపీని శుక్రవారం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు మంత్రి కేటీఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం



జిల్లా ప్రజల తరపున మంత్రి కేటీఆర్‌కు.. అజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పువ్వాడ విజ్ఞప్తి మేరకు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఈ నిధులు కేటాయిస్తూ జీవో జారీ చేశారు.

# బీఆర్ఎస్‌కు బీజేపీ సరెండర్

**మొదటిపేజీ తరువాయి**

కేంద్రంలోని బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. బండి సంజయ్, కిషన్‌రెడ్డి, అరవింద్‌ను తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు రేవంత్‌రెడ్డి. ఎంపీ అరవింద్ కూడా మోడీ చెప్పింది తప్ప ఇంకేమీ చేయలేరన్నారు. కాంగ్రెస్ నేతలపై ఈడీ, సీబీఐ కేసులు పెట్టిన బీజేపీ కేసీఆర్‌పై ఎందుకు పెట్టలేదని నిలదీశారు రేవంత్‌రెడ్డి. కేసీఆర్ ఏమైనా సత్యహరిశ్చంద్రుడా? మహాత్ముడా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాండ్, ల్యాండ్, మైన్ అన్ని దందాల్లో బీఆర్ఎస్ నేతలే ఉన్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలకు బీఆర్ఎస్, కేసీఆరే కారణమని మండిపడ్డారు రేవంత్‌రెడ్డి. కేసీఆర్ లక్ష కోట్లు దాచుకున్నారని.. వచ్చే ఎన్నికల్లో ఒక్కో ఎమ్మెల్యేకు 50కోట్ల రూపయాలు ఖర్చు చేసి గెలిపంచుకోవాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ ఐదే వేల కోట్లు ఖర్చు చేయాలని చూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఏడున్నర లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని.. రాష్ట్రంలో పుట్టబోయే బిడ్డపై కూడా లక్షన్నర అప్పు ఉందని చెప్పారు రేవంత్‌రెడ్డి. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ మాజీ నేత ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వినయ్‌రెడ్డితోపాటు ఆర్మూర్ నియోజకవర్గంలో బీజేపీకి చెందిన దాదాపు 500 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆర్మూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ధీటుగా పోరాడేది వినయ్‌రెడ్డి మాత్రమే అన్నారు రేవంత్‌రెడ్డి. అందుకే వినయ్‌రెడ్డిని స్వయంగా తానే పార్టీలోకి ఆహ్వానించానని చెప్పారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆర్మూర్‌కు చేసింది ఏమీ లేదన్నారు రేవంత్‌రెడ్డి. జమిలి ఎన్నికల పేరుతో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు... కాంగ్రెస్‌ను ఓడించాలని చూస్తున్నాయన్నారు రేవంత్‌రెడ్డి. ఇద్దరు కాదు... వంద మంది వచ్చినా కాంగ్రెస్‌ను ఏం చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ గడ్డపైకి వచ్చి.. కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు రేవంత్‌రెడ్డి. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని మట్టికరిపించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఖమ్మం కారులో కయ్యం..

**ఖమ్మం,విశాల భారతి:** ఖమ్మం జిల్లా వైరాలో బీఆర్ఎస్‌లో మరోసారి వర్గపోరు బహిర్గతమైంది. దళితబంధు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అధికార బీఆర్ఎస్‌లో ఒక్కసారిగా చిచ్చు రేపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ప్రతిపాదనలు తయారు చేయగా వాటిని కాదని బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ వర్గీయులకు కేటాయించడంతో విబేదాలు తలెత్తాయి. ఈ విషయంపై తన వర్గీయుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యే రాములు నాయక్ మార్కెట్‌యార్డులో ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి పువ్వాడతో పాటు, మదన్‌లాల్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టిక్కెట్ రాకున్నా పార్టీ గెలుపుకు కృషి చేస్తానని, అభ్యర్థికి స్వాగతం పలికానని బావా అని వచ్చి తనకు కుచ్చుటోపి పెడుతున్నారని మదన్‌లాల్‌పై ఆరోపణ చేశారు. రాజ్యాంగం తనకు ఇచ్చిన హక్కును పదవి ఉన్నన్ని రోజులైనా ఉండనివ్వడం లేదని ఆవేదన చెందారు. తనకు టిక్కెట్ రాకుండా చేసిన పెద్దమనిషే ఇదంతా చేస్తున్నారని పైన రాజు, యువరాజు తనకు అన్యాయం చేయగా.. ఇక్కడున్న సామంతరాజు తనపై కక్ష సాధిస్తున్నారని పువ్వాడను పరోక్షంగా విమర్శించారు. గిరిజనులపై చిచ్చు పెట్టేందుకు మంత్రి ప్రయత్నిస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా మంత్రి వైరాలో రాజకీయం చేస్తున్నారన్నారు. తనొక్కడే గెలిచి మళ్లీ మంత్రి కావాలని చూస్తున్నారని, జిల్లాలో ఉన్న అందరి ఎమ్మెల్యేల వలే తనను చూడాలని తనను టార్గెట్ చేసి రాజకీయ చలి కాచుకోవాలంటే తగిన గుణపాఠం చెబుతామని మంత్రి పువ్వాడకు సవాల్ విసిరారు. ఎమ్మెల్యే మాట్లాడుతుండగా.. చివరి వరకు అక్కడ ఉత్కంఠ వాతావరణం నెలకొంది. మండలాల వారీగా పలువురు నాయకులు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తూ వ్యాఖ్యలు చేశారు.

# వితంతులకు పింఛన్ ఇచ్చినంకనే ఎన్నికలకు వెళ్లాలి...

- సీఎం కేసీఆర్‌కు ఈటల సవాల్
- బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలతో విస్తృత సమావేశం
- ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం

సీఎం కేసీఆర్‌పై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండలో పర్యటించిన ఆయన బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలతో విస్తృత సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో ఈటల రాజేందర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ కేసీఆర్‌ను ఓడగొట్టాలని పిలుపు నిచ్చారు. అర్హులైన వృద్ధులు, వితంతువులకు ఫించన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. అక్రమంగా కూడబెట్టిన డబ్బుతో సీఎం కేసీఆర్ ఎన్నికలకు వస్తారని ఆరోపించారు. అవినీతి సంపాదనతో ఓట్లు కొనుగోలు చేస్తారని చెప్పారు. కేసీఆర్ ఇచ్చే డబ్బులు తీసుకుని ఓటు మాత్రం ధర్మానికే వేయాలని ఈటల రాజేందర్ కోరారు. ఎన్నికల సమయంలోనే సీఎం కేసీఆర్‌కు దళితులు, గిరిజనులు కేవలం గుర్తుకు వస్తారని ఈటల ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దామంటే అసెంబ్లీలో మైక్ కట్ చేస్తారని మండిపడ్డారు. సమస్యనను చర్చించకుండానే తన మాటలతో సీఎం కేసీఆర్ సభా సమయాన్ని వృధా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ మాటలకు, చేతలకు పొంతన ఉండదని ఈటల రాజేందర్ విమర్శించారు.





# ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు చేయూత

- 'ఎస్ఆర్ఆర్ ఫార్ట్యూన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఎల్ ఎల్ పి' అధినేత శ్రీనివాస్ రెడ్డి ఔదార్యం
- షూస్ , బెల్టులు, టైలు, గుర్తింపు కార్డు లు అందజేత

**వరంగల్, విశాల భారతి:** ప్రైవేట్‌స్కూల్ స్టూడెంట్లకు దీటుగా గవర్నమెంట్ స్కూల్‌స్టూడెంట్లకు కనీస అవసరాలను తీర్చడం వల్ల వారు ఆత్మవిశ్వాసంతో ఉన్నత చదువులు చదువుకొని గొప్పగా ఎదుగుతారని 'ఎస్ఆర్ఆర్ ఫార్ట్యూన్ ఇన్ ఫ్రా డెవలపర్స్ ఎల్ ఎల్‌పి' అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం.. మైలారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల ప్రైమరీ స్కూల్ 50 మంది స్టూడెంట్లకు రూ.30, 000 విలువ గల షూస్ , బెల్టులు, టైలు, గుర్తింపు కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మొదటి ఓనమాలు ఇక్కడే దిద్దానని చెప్పారు. తాను వ్యాపార రంగంలో ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నా.. తన బంగారు భవిష్యత్‌కు బాటలు వేసిన ఈ పాఠశాలను మరిచి పోకుండా వచ్చినప్పుడల్లా ఇలా విద్యార్థులకు చేయూత నందిస్తూ రుణం తీర్చుకుంటానని చెప్పారు. విద్యార్థుల ఉన్నత చదువు కోసం గతంలోనే కంప్యూటర్లు , ప్రింటర్లు, అందించానని తెలిపారు. అలాగే గ్రామంలో దేవాలయ నిర్మాణం, కరోనా కష్టకాలంలో ప్రతి ఇంటికీ నిత్యావసర సరుకులు అందించానని శ్రీనివాస్‌రెడ్డి గుర్తు చేశారు. హైస్కూల్‌లో 250 మంది స్టూడెంట్లకు రూ. 2 లక్షల తో షూ, బెల్ట్ లు అందించానని చెప్పారు. ఇదంతా తన సొంత ఖర్చులతో నే అందిస్తానని శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి తండ్రి పరిపాటి యాదవ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, సంధి రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 21న రెండో విడత డబుల్ ఇళ్ల పంపిణీ..

- పంపిణీపై సచివాలయంలో మంత్రి కేటీఆర్ సమీక్ష
- ఎంపిక ప్రక్రియలో ఎవరి ప్రమేయం లేదని వెల్లడి

**హైదరాబాద్,విశాల భారతి:** ఈ నెల 21వ తేదీన రెండో విడతలో హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేయనున్నట్లు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వెల్లడించారు. రెండో దశలో దాదాపు మరో 13, 300 ఇళ్లను పేదలకు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీపై మంత్రి కేటీఆర్ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు తలసాని, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, మల్లారెడ్డి, నగర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు. అత్యంత పారదర్శకంగా అర్హులైన పేదలకు మాత్రమే అందిస్తున్నామని.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో ఎవరి ప్రమేయం లేదని మంత్రి కేటీఆర్ తెలిపారు. అవినీతి అక్రమాలకు తావులేకుండా అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఏమాత్రం లేదని.. ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపిక పూర్తిస్థాయి బాధ్యతను అధికారులకే అప్పగించిందన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరి వివరాలతో కంప్యూటర్ ఆధారిత డ్రా తీస్తున్నామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగితే పూర్తిస్థాయి బాధ్యత అధికారులదేనని.. తప్పు చేసిన అధికారులను ప్రభుత్వ ఉద్యోగం నుంచి తీసి వేసే స్థాయిలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో గృహలక్ష్మి పథకాన్ని త్వరలో ప్రారంభిస్తామని.. మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో గృహలక్ష్మి కార్యక్రమానికి కొన్ని మార్పు చేర్పులు చేయాలని మంత్రులు ముఖ్యమంత్రిని కోరారని.. వారు సూచించిన మార్పులకు ముఖ్యమంత్రి సూచన ప్రాయంగా అంగీకరించారన్నారు. హైదరాబాద్ నగరంలో నోటరీ ప్రాపర్టీల అంశంలోనూ త్వరలో పూర్తి మార్గదర్శకాలు వస్తాయని..58, 59 జీవోల ద్వారా కూడా పెద్ద ఎత్తున ప్రజలకు ఉపశమనం లభించిందన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్నకబ్జాలను తొలగించి, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని కూడా వేగంగా ముందుకు తీసుకువెళ్తామని వెల్లడించారు.



# ఒకేసారి 9 వైద్యకళాశాలల ప్రారంభోత్సవం..

**మొదటిపేజీ తరువాయి**

పాల్గొంటారని చెప్పారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఆయా జిల్లా కేంద్రాల్లో 20వేల మందికి తగ్గకుండా భారీ ర్యాలీలు నిర్వహించాలన్నారు. 'రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేస్తున్న మొట్టమొదటి, ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలువనుంది. వైద్యకళాశాల ఏర్పాటుతో ప్రజలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అనుబంధంగా ఉండే ఆసుపత్రుల్లో అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. వైద్యకళాశాలల ప్రారంభంతో కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలిసేలా కార్యక్రమంలో పెద్దఎత్తున యువత, విద్యార్థులను భాగస్వాములను చేయాలి. ఆహార ఉత్పత్తిలోనే కాకుండా కీలకమైన వైద్యుల తయారీలోనూ అగ్రస్థానంలో ఉంది. 50 ఏళ్ల కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు దక్కింది కేవలం రెండు వైద్య కళాశాలలు మాత్రమే. 157 వైద్య కళాశాలలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చింది శూన్యం. రెండు జాతీయ పార్టీలు తెలంగాణకు తీరని అన్యాయం చేసిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలి.

ఇంతకు ముందు తెలంగాణ విద్యార్థులు వైద్యవిద్య కోసం పక్క రాష్ట్రాలు మొదలు ఉక్రెయిన్, రష్యా వంటి విదేశాలకు వెళ్లి అనేక కష్టాలు పడేవారు. తెలంగాణ పిల్లలు ఎలాంటి కష్టం లేకుండా రాష్ట్రంలోనే వైద్యవిద్యను అభ్యసించే గొప్ప సౌకర్యాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించారు. కొత్త వైద్యకళాశాల ఏర్పాటుతో అందుబాటులోకి రానున్న నూతన వైద్యసౌకర్యాలను ప్రజలకు వివరించాలి. ఈ ఏడాది దేశవ్యాప్తంగా పెరిగిన ఎంబీబీఎస్ సీట్లలో 43 శాతం తెలంగాణలోనే పెరిగాయి' అని కేటీఆర్ అన్నారు.

# హామీల అమలులో విఫలమైన కేసీఆర్

**మొదటిపేజీ తరువాయి**

సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సునిల్ బన్సల్, ప్రకాశ్ జవడేకర్, డీకే అరుణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇంఛార్జిలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు పాల్గొన్నారు. మేరీ మాటీమేరా దేశ్ కార్యక్రమ యోజన, ఎమ్మెల్యే ప్రవాస్ యోజన అసెంబ్లీ వారీగా ఏ విధంగా జరిగిందనే దానిపై నేతలు సమీక్షిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్వహించిన సమ్మేళనాలపై సమీక్ష నిర్వహించాల్సిన వాటిపై చర్చిస్తున్నారు. జిల్లా, అసెంబ్లీ వారీగా సంస్థాగత పరిశీలకుల పర్యటనకు చేయవలసిన ఏర్పాట్లు.. అలాగే అసెంబ్లీ ఎన్నికల తయారీపై సమీక్ష చేస్తున్నారు. త్వరలో జరిగే పార్టీ యాత్రల ఏర్పాట్లపైన అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నారు.

మోదీ జన్మదినమైన సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజుల సేవాపక్షం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై, ఆయుష్మాన్ భారత్ కార్డు జారీపై దిశానిర్దేశం చేస్తున్నారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 18 కులవృత్తి వారికి లబ్ధి చేకూర్చే పథకం గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై దిశానిర్దేశం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా చేయాల్సిన కార్యక్రమాలు, తెలంగాణ విమోచన దినోత్సవంకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తున్న నేపథ్యంలో పర్యటన విజయవంతంపై మార్గ నిర్దేశనం చేస్తున్నారు.

సెప్టెంబర్ 17ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కేంద్రం నిర్వహిస్తోందని.. ఈ వేడుకలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా.. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. వివిధ రూపాల్లో రూ.27 లక్షల కోట్లు తెలంగాణకు ఇప్పటివరకు కేంద్రం ఇచ్చిందని స్పష్టం చేశారు. రెండు పడక గదుల ఇళ్లు, పెన్షన్లపై కేసీఆర్ ఇచ్చిన మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అంగన్వాడి సెంటర్లో పౌష్టిక ఆహారం పంపిణీ

**సర్పంచ్ కొండ గణేష్**



**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని వెన్కే పల్లి అంగన్వాడి సెంటర్లో శుక్రవారం సర్పంచ్ కొండ గణేష్.. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సంబంధించి పోషక ఆహారం పంపిణీ పై ఆరా తీశారు. ఆహారంలో సమతుల్యత, వైవిధ్యం, పరిమితంగా ఉండే విధంగా చూసుకోవలన్నారు. కేలరీలు శృతిమించకుండా ఒకే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోకుండా ఆహార నియమాలను పాటించి ఆరోగ్యాలను కాపాడుకోవలన్నారు. పిల్లలకు తల్లి పాలు 2 సంవత్సరాల వరకు తప్పకుండా ఇవ్వాలి అన్నారు. ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు నిత్యం ఆహారంలో తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కొత్త సులోచన వార్డు సభ్యులు గడ్డం శేఖర్, కనుకుంట్ల రాజు, ఆయా అనిత, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



# నా దేశం నా మట్టి కార్యక్రమంలో పాల్గొన్న బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

**సైదాపూర్, విశాల భారతి:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు శుక్రవారం నా దేశం నా మట్టి కార్యక్రమాన్ని సైదాపూర్ మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్యం సమరయోధులను, దేశ భద్రత కోసం ప్రాణ త్యాగం చేసిన జవానులను, మన తెలంగాణలో తెలంగాణ విమోచన కోసం ప్రాణ త్యాగం చేసిన అనేక మంది వీరులను స్మరించుకుంటూ వారు పుట్టిన గడ్డ నుండి మట్టిని స్వీకరించి దేశ రాజధాని ఢిల్లీలోని అమరవీరుల స్మృతి వనానికి పంపడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 6 నుండి 15 వరకు నా దేశము నా మట్టి కార్యక్రమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేస్తామని అన్నారు. బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునిగంటి సంతోష్, బీసీ సెల్ అధ్యక్షులు నెల్లి శ్రీనివాస్, బిజెపి నాయకులు బైర శ్రీనివాస్, మద్ది పవన్, తంగల అశోక్, మడపు రాహుల్, కాయిత సన్ని, రంజిత్, సుదర్శన్, బన్నీ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉట్ల వేడుక

- యాదవ సంఘం ఆధ్వర్యంలో శోభాయాత్ర
- జై యాదవ, జై మాధవ అంటూ ఉట్లుకొట్టు వేడుక

**ఆమనగల్లు, విశాల భారతి:** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆమనగల్లు శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జై యాదవ, జై మాధవ అంటూ నినాదాలు చేస్తూ.. ఆమనగల్లు పట్టణంలోని పుర వీధుల్లో చిన్నారులు రాధా కృష్ణుడి వేశాదారణలో కృష్ణుడి విగ్రహాన్ని మేళాలు, వివిధ కళారూపాలు, చిన్నారుల కోలాటం ప్రదర్శిస్తూ డీజే నృత్యాలు, ఊరేగింపుతో మల్లన్న గుడి వరకు శోభాయాత్ర నిర్వహించారు. పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే వేడుకలో పలువురు చిన్నారులు ఉత్సవ పోటీల్లో పాల్గొని ఉట్లను కొట్టారు. ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్, పోచమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడు జేనిగెల గిరి యాదవ్, శ్రీ కృష్ణ యాదవ సంఘం సభ్యులు ముక్కేరి కృష్ణయ్య, బైకని నర్సింహ, ముక్కేరి వెంకటేష్, బైకని అశోక్, తోట కృష్ణ యాదవ్, తోట ఆనంద్ యాదవ్, మధు యాదవ్, ప్రవీణ్(జూన్)యాదవ్, కిట్టు యాదవ్, యాదవ కుల సంఘం పెద్దలు, మహిళలు, యువతులు, యువకులు పాల్గొన్నారు.

# గోకులాష్టమి వేడుకల్లో జెనవాడే సంగప్ప



**నారాయణఖేడ్, విశాల భారతి:** కృష్ణాష్టమి సందర్భంగా కంగ్టి మండలం సర్దార్ తండాలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప పాల్గొన్నారు. తండా వాసులు భక్తి ప్రపత్తులతో గోకుల అష్టమిగా నిర్వహించుకునే ఈ వేడుకల్లో మాల్ పూరి పేరుతో తయారు చేసే వంటకాన్ని తండా వాసులు బిజెపి నాయకులకు వడ్డించారు. ఈ వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. శ్రీ కృష్ణ భగవానుడి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని సంగప్ప ఆకాంక్షించారు. ఆయన వెంట బిజెపి నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, సీనియర్ నాయకులు, సాయిరాం గోపాల్ రెడ్డి, సంజు పాటిల్, సతీష్ తో పాటు తండా వాసులు ముకుందా, స్వరూప్ చంద్, భరత్, రాంసింగ్, సుందర్, నరేష్, మోతీలాల్, రామ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి వేముల

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మాణ పనులను శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. క్యాంపు కార్యాలయ నిర్మాణం తుది దశకు చేరుకున్నదని, ఫినిషింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని వర్క్ ఏజన్సీని, అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సీఎం కేసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలనేది సీఎం ప్రధాన ఉద్దేశమన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం





**ఆమనగల్లు, విశాల భారతి :** రాష్ట్రంలో బీసీలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టి అందజేస్తున్నారని ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ అన్నారు. ఆమనగల్లు బ్లాక్ మండలాలు ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి 186 లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో రూ .50లక్షలతో నిర్మించే ఎంపీడీఓ నూతన కార్యాలయము, రూ.20లక్షలతో మండల స్త్రీ శక్తి భవన నిర్మాణము, రూ.35లక్షలతో సీసీ రోడ్లు, రూ.20లక్షలతో ఉపరాశి కుంట సుందరీ కరణ నిర్మాణాలకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే గేయంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని, బిజెపి కాంగ్రెస్ లు రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా కోసం పోరాడుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దశరథ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, ఎంపీపీ కమ్లి మొత్య నాయక్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్, ఉపసర్పంచ్ రామకృష్ణ, రైతు అధ్యక్షులు వీరయ్య, నాలుగు మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, రైతులు అధ్యక్షులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలి

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రాజేశ్వర్, ఎంపివో గంగా మోహన్, ప్రభుత్వ వైద్యుడు అజయ్ పవర్, హెల్త్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజేశ్వర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీరు నిలువ ఉన్న ప్రాంతంలో ఆయిల్ బాల్స్ వెయ్యాలని, అవసరమైన చోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు. గ్రామ పంచాయతీలు ఫాగింగ్ మిషన్ కొనుగోలు చేయాలని తెలిపారు.

# లోక్ అదాలత్ తో సత్వర న్యాయం

**షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి**



**ఆమనగల్లు, విశాల భారతి :** కోర్టు పరిధిలో ఉన్న చిన్న చిన్న తగాదాలకు వెనువెంటనే పరిష్కారము, ఆర్థిక లావాదేవీలు, బీమా తదితర కేసులను సత్వరమే పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి అన్నారు. జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఆమనగల్లు జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో నేడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ లోక్ అధాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు సత్వరమే పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందన్నారు. లోక్ అదాలత్ లో భాగంగా శుక్రవారం షాద్ నగర్ ఏసిపి రంగస్వామి, ఆమనగల్లు సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బలరాం ఆమనగల్లు జూనియర్ కోర్టులో లోక్ అదాలత్ గురించి కౌన్సెలింగ్ నిర్వహించారు. లోక్ అదాలత్ లో భాగంగా 32 మంది రాజీకి సిద్ధంగా ఉన్నారని అన్నారు. బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని రాజీమార్గంతో కేసులను పరిష్కరించుకోవాలని ఏసీబీ రంగస్వామి, సిఐ వెంకటేశ్వర్లు అన్నారు.



# నాబార్డ్ ద్వారా రైతులకు ప్రత్యేక రుణ సదుపాయం

**నాబార్డ్ మేనేజర్ స్వప్నిల్**

**ఆమనగల్లు, విశాల భారతి:** నాబార్డ్ ద్వారా రైతులకు ప్రత్యేక రుణ సదుపాయము కల్పిస్తున్నట్లు నాబార్డ్ మేనేజర్ స్వప్నిల్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ డీసీసీబీ చైర్మన్, డైరెక్టర్ గంప వెంకటేష్ లతో నాబార్డ్ మేనేజర్ స్వప్నిల్, ఏజీఎం రాజీవ్ మోహన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు ఆర్థికంగా బలపడుటకు నాలుగు చక్రాల వాహన సదుపాయం కల్పించినట్లు వారు పేర్కొన్నారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేసినట్లు పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా అందించే సబ్సిడీలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఆర్థికంగా బలపడాలన్నారు. ఆమనగల్లు పిఎసిఎస్ ద్వారా ఆమనగల్, కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు రూ.1.50కోట్లు రైతులు రుణమాఫీ అయినట్లు నాబార్డ్ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మేనేజర్ నబి, సీఈఓ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సాహితి జూనియర్ కాలేజీలో సైబర్ క్రైమ్ పై అవగాహన

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నందు నారాయణఖేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఐ విద్యాచరణ్ రెడ్డి సైబర్ క్రైమ్, సీ టీంలపై అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో బాలికలు తమ వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయకూడదని, ఫిషింగ్ లింక్స్, గుర్తు తెలియని వ్యక్తులు, నెంబర్ నుండి వీడియో కాల్స్ వస్తె స్పందించకూడదని.. సైబర్ క్రైమ్ బారిన పడకుండా తగు జాగ్రత్తల గురించి స్టూడెంట్స్ కి అవగాహన కల్పించారు.




# దామోదర్ రెడ్డి సేవలు ప్రశంసనీయం

**ఆమనగల్లు, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర మల్టిపుల్ 320లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉచిత సంచార అన్నదాన శిబిరాన్ని డాక్టర్ వి.దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఫాస్ట్ మాజీ గవర్నర్ జి. చెన్న కిషన్ రెడ్డి ఆమనగల్లు బస్టాండ్ ఆవరణలో సమకూర్చిన అన్నదాన శిబిరాన్ని ఎల్సిఎఫ్ లీడర్ జి.చెన్న కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లుకు డాక్టర్ వి. దామోదర్ రెడ్డి సేవలు ప్రశంసనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆమనగల్లు నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని చెన్నకిషన్ రెడ్డి తెలిపారు. ఈ అన్నదాన శిబిరంలో సుమారు 450 మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు గుర్రం కేశవులు, వీరబ్రహ్మ రామ్మోహన్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ఉస్మాన్ పాషా జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాతరి స్వామి ఆధ్వర్యంలో ఉస్మాన్ పాషా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నిరంతరం సేవా కార్యక్రమాలలో నిమగ్నమై మారుమూల గ్రామాలలో, దట్టమైన అటవీ ప్రాంతాలలో, లొద్ది మానులలో, ఆదివాసీ తాండాలలో నిత్యావసర సరుకుల పంపిణీ, చలికాలంలో దుప్పట్లు పంపిణీ, ఇతర శుభ కార్యక్రమాలను ఆదివాసీ ప్రాంతాలలో నిర్వహిస్తు బెల్లంపల్లి నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో గొప్ప గుర్తింపు పొంది బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో నిలుస్తున్న సోదరుడు అని నాతరి స్వామి అభినందించారు. ఈ పుట్టిన రోజు వేడుకలో ఉస్మాన్ పాషా అభిమానులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు

**బాల్కొండ, విశాల భారతి:** రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీకి పల్లికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులుఎంపికయ్యారు. బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పల్లికొండ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థినిలు రవీనా, హరిణి, ప్రణవి రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హరినాథ్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో చక్కటి ప్రతిభ చూపి స్టేట్ లెవల్ కు ఎంపిక చేయబడ్డారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 9,10,11 తేదిలో నిర్మల్ జిల్లాలో జరిగే స్టేట్ లెవెల్ పోటీలో పాల్గొన్నాడం జరుగుతుందని చెప్పారు. అనంతరం ఎంపికైన విద్యార్థినిలకు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యమునా గంగారాం విద్యార్థినిలకు శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏషాల కృష్ణ, ఉపసర్పంచ్ గంగం ప్రశాంత్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గంగాధర్, వైస్ చైర్మన్ స్వప్న, వీడీసీ చైర్మన్ గణేష్, వీడీసీ కోశాధికారి కిషన్, పాఠశాల పి.ఈ.టి రమేష్ గౌడ్ ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా యంఆర్ జన్మదిన వేడుకలు

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండ్లి రాములు జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి, బారి గజ మాలను రాములుకు అలంకరించి, కేక్ కట్ చేయించి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్, ఆమనగల్లు మున్సిపల్ అధ్యక్షుడు వస్పుల మానయ్య , రాం నుంతల గ్రామ మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, గండికోట మల్లేష్, రాజు, దినేష్, జంతుక మైసయ్య, రాఘవేందర్, హరిలాల్, కిషన్, రాఘవేందర్, వస్పుల శ్రీశైలం, అలీమ్, ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## టీటీడీ సేవలను మరింత విస్తృత పరచాలి

**ఆమనగల్లు, విశాల భారతి:** టీటీడీ సేవలను మరింత విస్తృత పరచాలని తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, ఆవోప అధ్యక్షులు మలిపెద్ది శంకర్ సూచించారు. టీటీడీ అడ్వైజరీ కమిటీ నూతన ఛైర్మన్ గా నియమితులైన రవి ప్రసాద్ ను శుక్రవారం వారు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను సన్మానించి అభినందించారు. ఆలయ దర్శనానికి విచ్చేసే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేలా పాలక మండలికి సూచించాలని వారు ఆయనకు విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యేక ప్యాకేజి ఉన్నా.. అభివృద్ధి సున్నా

**ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**

**ఆసిఫాబాద్, విశాల భారతి:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.100 కోట్లతో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి కాగజ్ నగర్ పట్టణంలో అధ్వానంగా మారిన రోడ్లను అభివృద్ధి చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. కాగజ్ నగర్ పట్టణంలోని బి.ఆర్ అంబేడ్కర్ చౌరస్తాలో శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. పట్టణంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని ఆరోపించారు. పట్టణాల్లో, గ్రామాల్లో చిన్నపాటి రోడ్లను కూడా నిర్మించలేని దుస్థితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. సిర్పూర్ నియోజకవర్గంలోని రోడ్లన్నీ అధ్వాన్న స్థితికి చేరరాయని అన్నారు. రాజీవ్ గాంధీ, అంబేడ్కర్ చౌరస్తాలతో పాటు ప్రధాన రహదారులన్నీ అస్తవ్యస్తంగా మారాయన్నారు. కేవలం ఎన్నికలు వస్తేనే ముఖ్యమంత్రికి అభివృద్ధి గుర్తుకొస్తుందని



విమర్శించారు. అనంతరం ఈస్గామ్ లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఈస్గామ్ లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈస్గామ్ వీధులన్నీ జై ఆర్ఎస్పి, జై బీఎస్పీ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిడెం గణపతి, మాజీ జడ్పీటీసీ పిల్లల తిరుపతి, షేక్ చాంద్ పాష, ముస్తాఫిజ్, మనోహర్, రాంప్రసాద్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి వేములకు మద్దతు ప్రకటించిన కుల సంఘాలు

**బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని ఉరూరా అభివృద్ధి, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన మంత్రి ప్రశాంత్ రెడ్డికి కుల సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వేముల ప్రశాంత్ రెడ్డి గెలుపు కోసం సంఘాలు స్వచ్ఛందంగా తీర్మానం చేస్తున్నాయి. ఇప్పటికే పలు కుల సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానం చేయగా.. తాజాగా భీమ్‌గల్ మండలం చేంగల్ గ్రామానికి చెందిన ఏడు కుల సంఘాలు మున్నూర్ కాపు పటేల్స్ సంఘం(మిది వాడ), సాకలి సంఘం, గొల్ల పాకనాటి సంఘం, కుర్మ సంఘం, ముది రాజ్ సంఘం(మిది వాడ), ఎర్ర గొల్ల సంఘం, గొల్ల పాకనాటి సంఘం సభ్యులు బీఆర్ఎస్‌కే ఓటేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసిన కాపీని చేంగల్ ఎంపిటిసి(ఎంపిపి) ఆర్మూర్ మహేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగారెడ్డి, శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేవునురి లక్ష్మణ్ కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలనీ కురుమ సంఘం నాయకుల మద్దతు

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ కు దరఖాస్తు చేసుకున్న కురుమ సంఘానికి చెందిన దేవునురి లక్ష్మణ్ కు టికెట్టును కేటాయించి.. బీఫామ్ ఇవ్వాలని కురుమ సంఘం నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 115 అసెంబ్లీ స్థానాలలో కూడా తమ కురుమ సంఘంకు సముచిత న్యాయం చేయలేదని, తమ కురుమల దమాషా ప్రకారం నారాయణఖేడ్ నుండి దేవనూరి లక్ష్మణ్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ బీఫామ్ ఇస్తే కురుమ సంఘం వెన్నంటి ఉండి గెలిపించుకుంటామని వారు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి దేవనూరి లక్ష్మన్ మాట్లాడుతూ తమ కురుమ సంఘం అంతా తనను వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్నారని.. ఒక బీసీ సంఘం నాయకునిగా నన్ను నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్లు కేటాయిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ కురుమ సంఘం ఉపాధ్యక్షులు దత్తు నర్సింలు యువత అధ్యక్షులు, తాలూకా ఉపాధ్యక్షులు దశరథ్ కురుమ నారాయణఖేడ్ కురుమ యువత అధ్యక్షులు లోన్దే నర్సింలు, తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ తదితరులు ఉన్నారు.

## పర్మిషన్ లేకుండా ఆందోళన చేస్తే కఠిన చర్యలు

**పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్**

**పాలకుర్తి, విశాల భారతి :** ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల లీడర్లు పర్మిషన్లు లేకుండా ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు, ర్యాలీలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ ఒక ప్రకటన లో హెచ్చరించారు. సామాన్యమైన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజాశాంతికి, జన జీవనానికి ఆటంకం కలిగించరాదని, ప్రజలతో పాటు , వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందస్తుగా దరఖాస్తులు చేసుకొని సంబంధిత రెవెన్యూ పోలీసు అధికారుల నుండి అనుమతులు పొంది వారు తలపెట్టిన కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చన్నారు. పటాకులు, డీజేలకు కూడా యువత పర్మిషన్‌తీసుకోవాలని సీఐ సూచించారు. తమ సూచనలను అన్ని రాజకీయ పార్టీలు, ఇతర సంఘాలు పాటించాలని సీఐ సూచించారు.





## ఇంటి పరిసరాల శుభ్రత కోసం శ్రద్ధ తీసుకోవాలి..

**ఆర్మూర్, విశాల భారతి:** ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో కౌన్సిలర్ ఖందేష్ సంగీత శ్రీనివాస్ పాల్గొన్నారు. సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజన్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. పురపాలక శాఖా మాత్యులు కేటీఆర్, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి హరీష్‌రావు పిలుపు మేరకు ఆర్మూర్ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ బారాస నిజామాబాద్ పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, నియోజక వర్గ ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం ఆర్మూర్ పట్టణములోని రెండవ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ సంగీతా ఖాందేష్ వడ్డెర కాలనీ, రంగాచారి నగర్ కాలనీలలో వైద్య అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచిస్తూ, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నిలువ వున్న నీరు ద్వారా దోమలు ఏ విదంగా పెరుగుతాయో తెలిపారు. పలు చోట్ల నిలువ వున్న వృధా నీటిని పారవేయడం జరిగింది. ఇంటి పరిసరాలలో వృధా నీరు నిలువ వుంచవద్దని కోరారు. ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ నాయకులు ఖాందేష్ సత్యం, మున్సిపల్ సానిటరీ అధికారి మహేష్, ఆరోగ్య శాఖా హెల్త్ అసిస్టెంట్లు అనురాధ, సౌందర్య, భాగ్య, ఆనంద్, స్వప్న, స్రవంతి మున్సిపల్ సిబ్బంది శంకర్, మమత, మహిళా సమాఖ్య సభ్యులు గోదావరి రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ సర్కార్ తోనే అభివృద్ధి..

**ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలి**

**సైదాపూర్, విశాల భారతి:** బిఆర్ఎస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని సర్పంచుల ఫోరం అధ్యక్షులు చందా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సోమారపు రాజయ్య, బిల్లా వెంకట రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సైదాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పూసాల అశోక్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నాయకులు మాట్లాడుతూ.. గడపగడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. సైనికుల్లా పనిచేసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్ ను మూడోసారి ఎమ్మెల్యే గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. తొమ్మిదేళ్ల కెసిఆర్ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని వాళ్ళ బోగస్ మాటలు నమ్మవద్దని వారు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ,బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని, వాళ్లు రేపు మనలను కూడా మోసం చేయడానికి వస్తారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెలిమల్ల రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం కార్యదర్శి కాయిత రాములు, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, సింగల్ విండో డైరెక్టర్ బొమ్మగాని రాజు, మండల ప్రచార కార్యదర్శి నవీన్ గౌడ్, స్థానిక నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమన్వయ కమిటీ ఎన్నిక బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో సైదాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ సమన్వయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా సర్పంచ్ చందా శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు పూశాల అశోక్, బోనగిరి అనీలు, గూళ్ల అశోక్, గాదపాక కార్తీక్, పైడిపల్లి రవీందర్, బాణాల శ్రీనివాస్, ఎండి రఫీ, పొన్నం రామ్మూర్తి, మద్దెల నిఖిల్ లను ఏకగ్రీవంగా సమావేశంలో ఎన్నుకున్నారు.

## సిసి రోడ్లకు నిధులు మంజూరు

**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండల కేంద్రానికి సిసి రోడ్లు నిర్మించుకోవడానికి ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రూ.5 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు స్థానిక వార్డు మెంబర్ మన్నూర్ భూమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్మూర్ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ బారాస నిజాంబాద్ పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి నందిపేటను సుందరీకరణలో భాగంగా నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ కొత్తూరు భరత్, బారాస నాయకులు పాల్గొన్నారు.





## భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

**పంజాల రామాంజనేయులు గౌడ్**

**భువనగిరి టౌన్, విశాల భారతి :** భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్‌జెండా ఎగరేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం భువనగిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ తో కలిసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ఏఐసీసీ ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో, పార్టీ పదవులలో ప్రాధాన్యమివ్వడం హర్షణీయమన్నారు. అందులో భాగంగానే కర్ణాటక ఫార్ములా తరహాలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ నియోజకవర్గాలలో బీసీ అభ్యర్థులను బరిలో దింపుతామని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించినందున భువనగిరి పార్లమెంట్ సభ్యుడు పిసిసి స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి ఆశీస్సులతో భువనగిరి నియోజకవర్గంలో బీసీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి తీరుతానన్నారు. అనంతరం పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ బెంగుళూరు బ్రదర్స్ పైళ్ల శేఖర్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ మరోసారి భువనగిరి నియోజకవర్గ ప్రజలను మోసం చేయడానికి భువనగిరి నియోజకవర్గాన్ని దోచుకోవడానికి కార్పోరేట్ పారాషూట్ విధానం మేరకు ప్రజల మీద దండయాత్ర చేయడానికి నిన్నటి నుండి బయలుదేరారని, భువనగిరి ప్రజలంతా చైతన్యాన్ని ప్రదర్శించి బెంగళూరు బ్రదర్స్ ను బెంగళూరుకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గత తొమ్మిది సంవత్సరాలుగా అన్ని రంగాలలో పూర్తిగా విఫలమైన పైళ్ల శేఖర్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ భువనగిరి నుండి పోటీ చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మంగ ప్రవీణ్ సర్పంచ్లల ఫోరం మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి పట్లోళ్ల శ్యామ్ గౌడ్ కౌన్సిలర్ పడిగెల ప్రదీప్ పుట్ట గిరీష్ కుమార్ గౌడ్ టంటం లక్ష్మయ్య జిట్ట మల్లారెడ్డి వాసుదేవా రెడ్డి దాసరి మధు అమానత్ సిరికొండ శివకుమార్ గుమ్మిడేలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన రామాంజనేయ గౌడ్

**భువనగిరి, విశాల భారతి :** భువనగిరి పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్లో శ్రీ రత్నం భిక్షపతి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను కాంగ్రెస్‌నేత పంజాల రామాంజనేయులు గౌడ్ ఆశీర్వదించారు. అదేవిధంగా కొండమడుగు గ్రామ విద్యాకమిటి చైర్మన్ కనకబోయిన రాజమల్లేష్‌గారి మేనకోడలు వివాహం గూడూరు టోల్గేట్ వద్ద గల జయా గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు కూడా ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నకి ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మాజీ యంపిపి టంటం లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్, మాజీ యంపిటిసి లు బండారు ఆగమయ్య గౌడ్, దేశం ముత్యాలు గౌడ్, కొండమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, నాయకులు చంద్రగౌని కొండల్ గౌడ్, బండమీది శ్రీరామ్ గౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

**బెల్లంపల్లి, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారంగా ఎమ్మార్వో సుధాకర్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్ ఆధ్వర్యంలో ఓటు హక్కు నమోదు, ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వివిధ పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సుధాకర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారంగా 18 సంవత్సరాల పైబడిన వారు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగి ఉన్నవారు తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈనెల 19 తారీకు వరకు 18 సంవత్సరాలు పైబడినవారు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.



## 'భారత సంస్కృతి తెల్వకుండా మాట్లాడొద్దు'

**పాలకుర్తి, విశాల భారతి :** భారత పౌరసత్వం లేని కాంగ్రెస్‌నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డికి ఈ సంస్కృతి ఏం తెలుస్తుందని జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు ప్రశ్నించారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి ఆగమశాస్త్రం ప్రకారం త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా వల్మీడీ గ్రామంలో సీతారామ చంద్ర స్వామి దేవాలయ విగ్రహాలను పునః ప్రతిష్టించారు. పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వల్మీడి చరిత్రను ప్రపంచానికి తెలిసే విధంగా అన్ని తరాల అభ్యున్నతి కోసం సుమారుగా 40 నుండి 50 కోట్ల రూపాయలు వెచ్చించి గుడిని గుడి చుట్టూ రోడ్లు నిర్మించారు. అలాంటి పుణ్యక్షేత్రాన్ని ఝాన్సీరెడ్డి ఆగమ శాస్త్రం గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. రాజకీయాలు చేయదలుచుకుంటే ఎన్నో మార్గాలు ఉన్నాయి కానీ భారతీయ సంస్కృతిని ఇక్కడి ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా దేవుడీ మీద రాజకీయం చేయడం మీకు తగదు ఆమెకు తగదన్నారు. బొబ్బల అశోక్ రెడ్డి, పాలకుర్తి సొసైటీ సహకార బ్యాంకు చైర్మన్ ముస్కు రాంబాబు, చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాచర్ల ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కత్తి సైదులు, వల్మీడీ గ్రామ సర్పంచ్ వీరమల్ల జైహింద్, వల్మీడీ దేవస్థాన చైర్మన్ నిరాటి సోమయ్య, వల్మీడీ గ్రామ ఉప సర్పంచ్ చెరుకు రాములు తదితరులు పాల్గొన్నారు.



## లోక్అదాలత్ వినియోగించుకోవాలి

**నార్కట్ పల్లి, విశాల భారతి :** నార్కట్ పల్లి మండల రైతు వేదికలో అగ్రి క్లినిక్ వ్యవసాయ న్యాయ సలహా కేంద్రంలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో మండల ప్రజలతో సమావేశం ఉంటుందని సెప్టెంబర్ 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అగ్రి లీగల్ వాలంటీర్ మహమ్మద్ షబ్బీర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు , సివిల్ కేసులు, చెక్ బౌన్స్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాదం కేసులు, చలాన్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు రాజీ మార్గం ద్వారా సామరస్యంగా పరిష్కరించేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశమని అన్నారు. మండలంలో పారానికల్ వాలంటీర్లు అద్దంకి శ్రీశైలా చారి, పులిజాల రమేష్ ,బొబ్బిలి అరుణ జ్యోతి , రైతు వేదికలో ప్రతి మంగళ, శుక్రవారం అందుబాటులో ఉంటారని తెలిపారు.



# ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్యాయత్నం

**పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**పాలకుర్తి, విశాల భారతి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం, బమ్మెర గ్రామానికి చెందిన ఆలకుంట్ల కొమురయ్య ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెంటనే పాలకుర్తిలో ఆయన చికిత్స పొందుతున్న ప్రైవేట్ హాస్పిటల్ వద్దకు వెళ్లి అధైర్యపడొద్దని, అండగా ఉంటా అని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. మంచి వైద్య సేవలను అందించాలని అక్కడి వైద్యులను ఆదేశించారు.



# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

**భువనగిరి , విశాల భారతి:** బీబీనగర్ మండల్ మగ్ధుంపల్లి గ్రామంలో కొత్తగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం ఘనంగా నిర్వహించారు. భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ హాజరు కాగా గ్రామ ఎంపీటీసీ జిట్టా రజిత అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ , బీబీనగర్ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, మండల మాజీ ఎంపీపీ లక్ష్మయ్య , పంజాల వెంకటేష్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మట్ట గణేష్ గౌడ్ లింగ స్వామి యాదవ్, జిట్టా నర్సిరెడ్డి, మట్టా జహంగీర్ గౌడ్, బుచ్చి రాములు, పాదం శ్రీరాములు, గ్రామ సర్పంచ్ పిష్క లక్ష్మి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రెండో రోజు కృష్ణాష్టమి వేడుకలు

**భువనగిరి, విశాల భారతి :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఇస్కాన్ టెంపుల్ వారి ఆధ్వర్యంలో శ్రీల ప్రభుపాదుల వారి బర్త్‌డే సందర్భంగా పసుపునూరి నాగభూషణం ఇంట్లో రెండవ రోజు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగన్నాథ్ పూరి నుండి శ్రీమాన్ సహిష్ణు నీతాయ్ దాస్ గారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భగవద్గీత ప్రవచనం , హారతి , పలు రకాల అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వరూప సిద్ది దాస్ , దత్తాత్రేయ దాస్ , ఇతర భువనగిరి భక్త బృందం పాల్గొన్నారు.

# మెడిసిన్ లో సీటు సాధించిన రంజిత్ కు సన్మానం



**మునగాల, విశాల భారతి :** ఇటీవల వెలువడిన నీట్ పరీక్ష ఫలితాల్లో కోదాడ పట్టణానికి చెందిన జర్నలిస్టు పిడమర్తి గాంధీ కుమారుడు రంజిత్ కుమార్ ఎంబీబీఎస్‌లో ఏ క్యాట్ ఫస్ట్ రౌండ్ లోనే వికారాబాద్ లోని మహావీర్ మెడికల్ కాలేజ్ లో సీటును సంపాదించుకున్నాడు. ఎంబిబిఎస్ లో సీటు సంపాదించిన రంజిత్ కుమార్ కు శుక్రవారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో మునగాల మండల్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఓ పేద కుటుంబంలో జన్మించిన రంజిత్ కు మెడిసిన్ లో సీటు రావడం పూర్వజన్మ సుకృతం అని, తల్లిదండ్రుల ప్రోత్సాహం అని అన్నారు. రంజిత్ కు మెడిసిన్ లో సీటు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు జి ఎస్ రెడ్డి, అధ్యక్షుడు బెజవాడ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి జె సామ్యూల్, సభ్యులు దస్తగిరి, ధరావత్ రవి, ఎస్ గోపి, తుమ్మల వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీను, సుంకరి సతీష్, గడ్డం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే భాగస్వామ్యంతో కార్గో సేవలు

**నల్లగొండ, విశాల భారతి:** భారతీయ రైల్వే భాగస్వామ్యం తో తపాలా శాఖ రైల్ పోస్ట్ గతి శక్తి ఎక్స్ ప్రెస్ కార్గో సర్వీసెస్ పేరుతో దేశంలోని ఏ ప్రాంతానికైనా పార్సెల్ రవాణా సదుపాయాన్ని కల్పించనున్నట్లు నల్గొండ నార్త్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రవి ఒక ప్రకటనలో తెలియజేశారు.దీనిలో భాగంగా 35 కిలోల నుంచి ఆ పైబడిన ఎంత బరువు ఉన్న సరుకులైన పంపవచ్చు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల వారిని దృష్టిలో ఉంచుకొని సుమారు 23 టన్నుల సామర్థ్యం తో కూడిన ఒక ప్రత్యేక రైల్వే భోగిని తపాలా శాఖకు కేటాయించినట్లు తెలిపారు. తపాలా శాఖ స్వీకరించిన సరుకులను సంబంధిత చిరునామాకు డోర్ స్టెప్ డెలివరీ పేరిట చేరవేస్తారని, సరుకులను పంపిన తర్వాత అవి ఏ ప్రాంతంలో ఉన్నాయో ఆన్లైన్లో ట్రాకింగ్ చేసే సౌకర్యం ఉందని తెలిపారు. పంపించిన సరుకులు ప్రమాదవశాత్తు పాడైతే పరిహారం పొందే అవకాశం సైతం పొందేలా తక్కువ ప్రీమియంతో భీమా సౌకర్యం కల్పిస్తారు. వినియోగ దారులకు నాణ్యమై న సేవలు అందించేందుకు భువనగిరి, నల్లగొండ,రామన్నపేట తపాలా కార్యాలయాలలో ప్యాకింగ్ చేసే సౌకర్యాలు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. కావున ఈ సదవకాశాన్ని వినియోగదారు లు సద్వినియోగం చేసుకోవాల ని కోరారు.

# కాంగ్రెస్ లో కల్లోలం..

**సైదాపూర్, విశాల భారతి:** మా నాయకుడికి టికెట్ అని ఓ వర్గం, మా నాయకుడికి కన్ఫామ్ అయిందని మరో వర్గం అంటూ ఆ ఇద్దరి నేతల అనుచరులు ఆ నియోజకవర్గ పరిధిలో చేస్తున్న హడావుడి అంత ఇంత కాదట. తమ నేతకే టికెట్ అంటే.. తమ నేతకే టికెట్ వస్తుంది అని బెట్టింగ్ లు కాస్తున్నారట. ఇంతకీ ఆ ఇద్దరు నేతలు ఎవరు.. హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్స్ పార్టీ రాజకీయాలు గమ్మత్తుగా మారాయట. ఈ సారి హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు నేతలు టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఒకరు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కాగా, మరోకరు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి. ఇందులో మా నాయకునికే టికెట్ పక్కా అని ఒకరు అంటుంటే.. అంత సీన్ లేదు మా నాయకునికే టికెట్ కన్ఫామ్.. అంటూ ఆ ఇద్దరి నేతల అనుచరులు వారి నియోజకవర్గ పరిధిలో చేస్తున్న హడావుడి అంత ఇంత కాదట. ఈ ఇద్దరు నేతలు హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారట. పొన్నం ప్రభాకర్, ప్రవీణ్ రెడ్డి మధ్య గతంలో కొంత గ్యాబ్ ఉండేదట. కానీ ఇప్పుడు ఆ ఇద్దరు నేతలు నియోజకవర్గ పరిధిలో కలిసి, మెలిసి తిరుగుతున్నారని సమాచారం. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో కూడా ఇద్దరు కలిసే చేస్తున్నారట. ఒకరికి తెలియకుండా ఒకరు ఎవరి స్థాయిలో వారు ప్రయత్నాలు మొదలు పెట్టారట. కలిసిమెలిసి తిరగడం వరకు ఓకే కానీ, టికెట్ విషయంలో మాత్రం వెనక్కి తగ్గొద్దు అన్న మనం అని.. వాళ్ల వాళ్ళ అనుచరులు, వాళ్ళ నేతలకు సీరియస్ గా చెబుతున్నారట. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా దరఖాస్తు చేసుకున్న ఇద్దరు అభ్యర్థులు టికెట్ తనకే వస్తుందంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ కు 45 వేల ఓటు బ్యాంకు ఉందని, గతంలో కరీంనగర్ ఎంపీగా పోటీ చేసినప్పుడు కూడా హుస్నాబాద్ నియోజకవర్గంలో తనకు వచ్చిన ఓట్లు చాలా ఎక్కువగా ఉన్నాయి అని ధీమా వ్యక్తం చేస్తుండగా, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి ముల్కనూర్ సహకార బ్యాంక్ అధ్యక్షుడిగా పనిచేసిన మంచి పేరు. ఇదే నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉంది. ఇప్పటికే ఈ ఇద్దరు నాయకులు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని





ఇంటింటా ప్రచారంతో చుట్టేస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్స్ టికెట్ ఈ ఇద్దరిలో ఎవరికి వస్తుందో.. అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందో.. అని ఉత్కంఠ నెలకొందట. మరి చివరికి ఎవరు బెట్టింగ్ లో గెలుస్తారో.. ఎవరి మొక్కులు ఫలిస్తాయో వేచి చూడలి.



# భువనగిరిలో యూత్ కాంగ్రెస్ క్యాంపెయినింగ్

**భువనగిరి , విశాల భారతి :** యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ఎండీ అవేస్ చిస్తీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని కిసాన్ నగ ర్‌లో శుక్రవారం 'హాత్ జోడో, బూత్ జోడో' డోర్‌టు డోర్ క్యాంపెయినింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని అన్నారు , ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి యనగండ్ల సుధాకర్ ,భువనగిరి అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ, విశాల భారతి :** పేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తున్నామని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని గుడిబండ, భీక్య తండా గ్రామాలకు చెందిన 90 మంది పేదలకు జిఓ నెంబర్ 58 ప్రకారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనేదే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. గత పాలక వర్గాలు ఇళ్ల స్థలాలు ఇచ్చి బ్యాంకులతో బలవంతంగా బకాయిలు వసూలు చేయించిదన్నారు. పేదల అభ్యున్నతే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని, గృహ లక్ష్మి పదకంతో పేదలకు స్వంత ఇంటి భరోసాను ఇస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధిస్తుందని హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కొండ సైదయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు చంద నాగేశ్వరరావు, తాహాశీల్దార్ సాయ గౌడ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యుల సంఘం భవన స్థల పరిశీలన

**చిట్యాల, విశాల భారతి :** చిట్యాల పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సుశృత గ్రామీణ వైద్యుల సంఘం భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. చైర్మన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ అతి త్వరలో ఎమ్మెల్యే చేతులమీదుగా శంకుస్థాపన చేసి భవన నిర్మాణ కార్యక్రమం చేయిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. సుశ్రుత సంఘం సభ్యులు ఎమ్మెల్యే ,చైర్మన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోనుగోటి హనుమంతరావు,జిల్లా గౌరవ అధ్యక్షులు డి ఎస్ ఎన్ చారి,మున్సిపాలిటీ కమిషనర్ మందడి రామ దుర్గా రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ రావు,ఏఈ శంకర్ బాబు, కౌన్సిలర్స్ కోనేటి కృష్ణ,బెల్లి సత్తయ్య,చిట్యాల మండల సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు కల్లూరి కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి రామలింగ స్వామి, కోశాధికారి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# దయాకర్‌రావు ఓటమిని ఆ సీతారామచంద్రులే నిర్ణయిస్తరు

- **వల్మీడి ఆలయంలో విరిగిన ధ్వజ స్తంభాన్ని పరిశీలించిన ఝాన్సీ రెడ్డి**
- **ఆలయంలో నాణ్యతలేని పనులతో ప్రజాధనం వృధా చేశారని ఆరోపణ**

**పాలకుర్తి, విశాల భారతి :** పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలోని సీతారామాలయాన్ని కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం ఆలయంలో విగ్రహాల పున:ప్రతిష్ఠాపన పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనం వృథా చేశారని ఆరోపించారు. పైగా నాణ్యతలేని కట్టడాలు కట్టడంతో ఆలయ ప్రారంభోత్సవం నాడే ధ్వజ స్తంభం విరిగిపోవడం అరిష్టంగా ప్రజలు భావిస్తున్నారన్నారు. ఆగమేఘాల మీద నిర్మించిన దేవాలయం రాజకీయ లబ్ధి కోసం దేవుడి పేరుతో తన ఖజానా నింపుకోవడానికే మంత్రి దయాకర్‌రావు చేసిన పని తప్పా దైవభక్తితో చేసింది కాదని విమర్శించారు. 50 కోట్ల రూపాయల పనులు ఇక్కడ ఏం జరగలేదని, ఎన్నికల్లో ప్రజల నుంచే రాబట్టుకునే ఎత్తుగడలోనే ఈ పథకం పన్నారన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అవినీతి అక్రమాలను ఆ సీతారామచంద్రులు కూడా సహించలేదని ,ఆయన ఓటమిని కూడా ఆ భగవంతుడే నిర్ణయిస్తాడని తెలిపారు.



# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య**

**తొర్రూరు, విశాల భారతి :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తొర్రూరు ఎంపీపీ చిన్న అంజయ్య అన్నారు. మండలంలోని పెద్ద మంగ్యా తండా గ్రామ పంచాయతీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ జాటోత్ శారద రమేష్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడా వస్తువులు, ప్యాడ్లు, పెన్నులను ఎంపీడీవో సింగారపు కుమార్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అంజయ్య మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలోనే ప్రభుత్వ పాఠశాలలో అన్ని విధాలుగా అభివృద్ధి జరిగి నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండి విద్య పట్ల శ్రద్ధ వహించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.విద్యార్థులకు విద్య,క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన సర్పంచ్ శారదా రమేష్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ యుగేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ జాటోత్ టికు నాయక్, బిఆర్ఎస్ నాయకులు బత్తుల యాకయ్య,పంచాయతీ కార్యదర్శి నీరజ, ఉపసర్పంచ్ తుకారాం,పార్టీ గ్రామ అధ్యక్షుడు లచ్చిరాం,పాఠశాల హెచ్ఎం మాలతి, అంగన్వాడి టీచర్లు శాంతి, సుజాత, స్థానికులు కిషన్,నారాయణ, బుండ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# టీయుడబ్ల్యూజే హెచ్143 లోకి వలసలు

**మునగాల, విశాల భారతి :** ఐజేయూ నుంచి టీయూడబ్ల్యూజే- 143 యూనియన్ లో శుక్రవారం మునగాల మండలంలోని జర్నలిస్టులు భారీగా చేరారు. జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న టీడబ్ల్యూజేహెచ్ 143 యూనియన్ మాత్రమేనని జిల్లా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్, టిడబ్ల్యూజేహెచ్ 143 కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావులు అన్నారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు సంఘం నుండి సభ్యత్వాన్ని రద్దు చేసుకొని, తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ టిడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్‌లోకి వచ్చిన సీనియర్ జర్నలిస్ట్ జిఎస్ రెడ్డి, జె సామ్యూల్, బి గోవర్ధన్, ఎస్కే దస్తగిరి, ధరావత్ రవి, ఎస్ గోపి, అనంతుల శ్రీను, సుంకరి సతీష్, గడ్డం లక్ష్మీనారాయణ, ఎస్కే పాషా, తోకల సైదులు జిల్లా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, వంగవీటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ వారధిగా ఉంటూ నిత్యం జర్నలిస్టు సమస్యలపై, ఇండ్ల స్థలాలకై పోరాడుతున్న యూనియన్ టియూడబ్ల్యూజేహెచ్ 143 మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టియుడబ్ల్యూజేహెచ్ 143 ప్రధాన కార్యదర్శి హరికిషన్, కోదాడ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిడమర్తి గాంధీ, కోదాడ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు, టీయూడబ్ల్యూజే హెచ్143 ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తంగెళ్లపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కనకదుర్గ అమ్మవారికి క్షీరాభిషేకం

**చిట్యాల, విశాల భారతి:** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణ మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున అమ్మవారికి సామూహిక క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి రజిత దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున విచ్చేసిన మహిళలు అమ్మవారికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, చైర్మన్ శీలా సత్యనారాయణ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాప రెడ్డి, జిట్ట శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి వివిధ హోదాలలో ఉన్న నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన 'ఎర్రంరెడ్డి'

**దేవరుప్పుల, విశాల భారతి :** మండలంలోని, నీర్మాల గ్రామంలో ఇటీవల మరణించిన లేగ అహల్య దేవి, కాడబాయిన మీనమ్మలను, నల్ల కుంట తండాలో ఇటీవల మరణించిన నునావత్ దశ్రు కుటుంబాలను టీపీసీసీ సెల్ కన్వీనర్ ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి శుక్రవారం పరామర్శిం చారు. ఆయన వెంట పాల్గొన్న పాలకుర్తి మాజీ ఎంపీపీ యాక సోమయ్య, దేవరుప్పుల మండల వైస్ ఎంపీపీ జి.యాకన్న, రాజేందర్, కూస భాస్కర్ రెడ్డి, సింగరపు నర్సింగరావు, గండిపెల్లి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వారోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి

**సీపీఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**




**మహబూబాబాద్ / కురవి, విశాల భారతి :** వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సి.పి.ఐ డోర్నకల్ నియోజకవర్గం కార్యదర్శి నల్ల సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సి.పి.ఐ కురవి మండల సమితి సమావేశం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ చరిత్రలో ప్రసిద్ధికెక్కిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అంశాలను పాఠ్యాంశాలలో చేర్చి, నాటి పోరాటంలో పాల్గొన్న నాయకుల మరియు ఆయా ప్రదేశాలను స్మారక చిహ్నాలుగా తీర్చిదిద్దాలని అట్టి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి తెలంగాణ ప్రాముఖ్యతను చాటాలని డిమాండ్ చేశారు. నిత్య వసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు, అతి కొద్ది మందికి ఓట్ల జాతరలో భాగంగా సంక్షేమ పథకాల తాయిలాలతో మళ్లీ అధికారంలోకి రావడం కోసం మాయ చేస్తున్నారని వీరికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గులాబీ గూటికే సంక్షేమ పథకాలు చేరడాన్ని వ్యతిరేకిస్తూ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాలనే డిమాండ్ తో ఈనెల 11 న సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించ బోతున్నామని ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సి.పి.ఐ సీనియర్ నాయకులు భుదమ వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సి.పి.ఐ మండల కార్యదర్శి కరణం రాజన్న జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు పోగుల శ్రీనివాస్ గౌడ్ బుర్ర సమ్మయ్య తురక రమేష్ కన్నె వెంకన్న దూది కట్ల సారయ్య నర్సింగ్గం గురవయ్య, రామగోని రవి, కొమరయ్య, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, బుడగ పిచ్చయ్య, బొల్లు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వీరేశం

**చిట్యాల, విశాలభారతి :** చిట్యాల మండలం ఎలికట్టే గ్రామంలో చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నరసింహ తండ్రి గుడిపాటి ముత్యాలు గత కొద్ది రోజుల క్రితం చనిపోయాడు. శుక్రవారం ముత్యాలు సంతాప సభలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాటం వెంకటేశం ,ఆవుల యాదయ్య, ఎద్దులపూరి కృష్ణ,అద్దెల లింగారెడ్డి, కొండకింది వెంకటరెడ్డి, వెంకన్న,బెల్లం ప్రవీణ్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాలలు ఐక్యంగా ఉద్యమించాలి

**తిరుమలయపాలెం, విశాల భారతి :** తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో శుక్రవారం యూనిటీ ఆఫ్ మాల గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం దామల్ల ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు పాల్గొని మాట్లాడుతూ, మాల కమ్యూనిటీలో ఐక్యత లేక అనేక విధాలుగా నష్టపోతున్నామని ఈ నష్టాన్ని మనం అధికమించాలి అంటే ముందుగా ఐక్యంగా ఉండాలన్నారు. నేటి రాజకీయ పార్టీలు ఏవైనా గాని గత కమిటీలలో మాలలకు ప్రాధాన్యత తగ్గిపోయిందని అన్నారు. రేపు రాబోయే ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ అయినా కాని మాలల కమ్యూనిటీకి అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని, లేనియెడల ఓటుతో వారికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. 2014 నుండి 2023 వరకు ప్రభుత్వ రంగ సంస్థలలో రాజకీయ, విద్య ఉపాధి, ప్రభుత్వ సంక్షేమాలలో తీవ్రమైన నష్టం జరిగిందని, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు స్కీములలో మాల కమ్యూనిటీకి గుర్తింపు లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు మాలలను గుర్తించకపోతే ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గాలలో ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. తిరుమలయపాలెం మండలంలో ఉన్నటువంటి ప్రతి మాల పల్లెలో సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టాలని అనంతరం మండల అధికారులకు కలిసి మాలలకు గృహ లక్ష్మి స్కీములో జనాభా లెక్క ప్రకారం, ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీరోలు గ్రామ పెద్దలు బూరుగు రాములు, బద్దెపూడి వెంకట నర్సు, పాలేరు నియోజకవర్గ కన్వీనర్ కమటం లక్ష్మణ్, దామల్ల శ్రీను, నేతకాని వెంకన్న, పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ వర్ధంతిని గ్రామ గ్రామాన నిర్వహించాలి

**-రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య**

**తొర్రూరు, విశాల భారతి :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సభలను గ్రామ గ్రామాన నిర్వహించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో అమరవీరుల యాదిలో సెప్టెంబర్ 10 నుంచి 26 వరకు సభలు, సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలని కరపత్రాన్ని తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పున్నం సారయ్య, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నల్లూరి రామలింగం లు హాజరై మాట్లాడుతూ అమరవీరుల వ్యాధిలో వీరనారి చిట్యాల ఐలమ్మ విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన సత్తెన పల్లి రామకృష్ణ లను స్మరించుకుంటూ గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ర్యాలీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని అన్నారు. ఇటీవల రజక వృత్తిదారుల సంఘం నిర్వహించిన ఆందోళన పోరాటాల ఫలితంగా లాండ్రీ ఇస్త్రీ షాపుల దుకాణాలకు బొగ్గును ప్రత్యేకంగా ఉచిత విద్యుత్ అందించే విధంగా చట్టాలను సాధించుకున్నామని అన్నారు. రాష్ట్రంలో 250 యూనిట్ల ద్వారా సుమారు 75 వేల మంది లబ్ధి పొందుతున్నారని, మరికొంతమంది అర్హులైన రజక వృత్తిదారులందరికీ ఉచిత విద్యుత్ అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలలో రజక వృత్తిదారుల పరిణి రజక సొసైటీలకు ఇస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 102 విడుదల చేసిందని దానిని పూర్తిస్థాయిలో అమలు చేసి రజకవృత్తిదారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి వెంకటేష్, తొర్రూరు మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య, కార్యదర్శి పొడగంటి శేఖర్, సహాయ కార్యదర్శి చింతల మధు, నాయకులు కొండ్రాతి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## కొత్త జంటను ఆశీర్వదించిన సుధాకర్ రావు

**దేవరుప్పుల, విశాల భారతి:** మండల కేంద్రం లోని తిరుమల గార్డెన్ లో మన్పాడ్ గ్రామానికి చెందిన కోల సోమయ్యయాదలక్ష్మి దంపతుల కూమారుడు లలన్ కుమార్ మమత ల వివాహానికి శుక్రవారం రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య, సీనియర్ నాయకుడు బస్వ మల్లేశ్, మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంత్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, సర్పంచ్ వర్రె మధు, మండల నాయకులు కోతి ప్రవీణ్, తీగల సత్య నారాయణ, బస్వ సోమ నర్సయ్య, సత్తయ్య, వీరస్వామి, భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**మణుగూరు, విశాల భారతి :** పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు కూనవరం గ్రామ పంచాయతీ పరిధిలోని వజ్జా వారి గుంపులో శుక్రవారం నాడు పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ గ్రామ ప్రజలని కలిసి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నియోజకవర్గ నాయకులు వట్టం రాంబాబు మాట్లాడుతూ పేదప్రజలఅభ్యున్నతే మన ప్రభుత్వ లక్ష్యం, మన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగ కాంతారావు లక్ష్యం కూడా పినపాక నియోజకవర్గం పేద ప్రజల అభ్యున్నతి కొరకే పినపాక నియోజకవర్గం అభివృద్దే మన ఎమ్మెల్యే లక్ష్యమని, ఈ ప్రాంత ప్రజలందరూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, నిరంతరం పరితపిస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న మన ఎమ్మెల్యే రేగా కాంతారావు కు మనమందరం రుణపడి ఉండాలని అన్నారు, తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టే అభివృద్ధి,సంక్షేమ పథకాలు కూడా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేను గతంలో మనం ఎప్పుడూ చూడలేదని, గతంలో గెలిచిన ఎమ్మెల్యేలు వాళ్ళ స్వలాభం కోసం పనిచేసుకున్నరే తప్ప, ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు. భవిష్యత్తులో అలాంటి వారిని మన గ్రామంలోనికి రానేకుండా, ప్రజలందరూ తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కల్లిబోల్లి మాటలతో మాయ చేయాలని ప్రయత్నించే వారి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కరపత్రాలను గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతి ఇంటింటికి అందజేయాల్సిన బాధ్యత, అభివృద్ధి పథకాలను వివరించాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు బీ అర్ ఎస్ నియోజకవర్గ నాయకులు వట్టం రాంబాబు గ్రామ సర్పంచి ఏనిక ప్రసాద్ వల్లభనేని రమణ డైరెక్టర్ సకిని బాబూరావు మడి వీరన్న బాబు బర్ల సురేష్ వంక సూరయ్య మూసా తదితరులు పాల్గొన్నారు.

## బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలి



**మహబూబాబాద్ /మరిపెడ బంగ్లా, విశాల భారతి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ వీరబాబు డీ.ఎం తో మాట్లాడుతూ.. బురహాన్ పురం నుండి గుండెకుడికి దాదాపు రోజుకు 50 మంది విద్యార్థులు స్కూలుకు నడిచి వెళ్తున్నారు. మూడు కిలోమీటర్ల దూరంలో బురాన్ పురం నుండి గుండె పూడి మీదుగా బంగ్లాకు బస్సు రాక పోకలు నడిచాయి గతము లో ఇప్పుడు కూడా అదే విధంగా విద్యార్థులకు అనుగుణంగా బస్సు నడపాలని డి.ఎం కు వివరించడం జరిగింది. ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో మరిపెడ మండల వ్యాపితంగా సర్వే చేయడం జరిగింది. ప్రతి స్కూలుకు వెళ్లి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆ సందర్భంలో విద్యార్థులు వారి గోడును వెళ్ళబోస్తూ ప్రతినెల మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లి బస్సు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అని విద్యార్థులు వారి గూడును వెల్లబోశారు. స్పందించిన ఎస్.ఎఫ్.ఐ వీరబాబు మహబూబాబాద్ బస్సు డి.ఎం ఆఫీస్ కి వెళ్లి మహబూబాబాద్ జిల్లా డి.ఎం విజయ్ కుమార్ కు మరిపెడ మండలంలో బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఎస్.ఎఫ్.ఐ వీరబాబు అన్నారు. బస్ పాస్ కౌంటర్ మరిపెడ బంగ్లా బస్టాండ్లో కౌంటర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్.ఎఫ్.ఐ వీరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కేలోత్ సాయి, సూర్య ప్రకాష్, సింహాద్రి, అమీర్, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**దాయం రాజిరెడ్డి చారిటబుల్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి**

**తుంగతుర్తి, విశాలాభారతి :** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది, గౌరవ ప్రదమైనదని దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. ఇటీవల వెలువడిన రాష్ట్ర స్పోర్ట్స్ పాఠశాల ఫలితాలలో వెంపటి ప్రాథమిక పాఠశాల నుండి 13 మంది ఎంపికైన సందర్భం తో పాటు పాఠశాల నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు వెంకట రామ నరసమ్మ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన మల్లేపాక రవీందర్ లను దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. కనిపించే దైవంగా ఎంతో మంది సామాన్యులను గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దిన ఘనత గ్రామీణ ఉపాధ్యాయులదేనన్నారు .నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. విలువలతో కూడిన విద్యనందించడంతో పాటు క్రీడల్లో తర్ఫీదు ఇచ్చి స్పోర్ట్స్ స్కూలుకు ఎంపిక కావడం లో కృషి అభినందనీయమన్నారు. పిల్లల భవిష్యత్తు ఎంతో ముఖ్యమని, వారిలో ఆ నమ్మకాన్ని కలిగించేలా ఉపాధ్యాయులు ,విద్యా వ్యవస్థ ముందుకు సాగేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు శాలువాతో ఘనంగా సన్మానించి మేమొంటోలు అందజేశారు. గ్రామంలో సమిష్టి కృషితో ముందుకు వెళ్లినప్పుడే పాఠశాల విద్యార్థులు పాఠశాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం పలువురు వ్యక్తులు పాఠశాల అభివృద్ధిపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయిని లింగయ్య, ఉప సర్పంచ్ భాష బోయిన వెంకన్న, ఎస్ఎంసి చైర్మన్ పల్లూరు అంబేడ్కర్, జడ్పీహెచ్ఎస్ పిల్లల్లో ఉత్సవాలు ఉపాధ్యాయులు కూరపాటి రవీందర్, ఉపాధ్యాయులు మోతె శ్రీను,జడ్పీ హెచ్ఎస్ హై స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ బోనగిరి లక్ష్మీనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు సూదగని రాజయ్య, మాజీ సర్పంచ్ తునికి సాయిలు, పులుగుజ్జ యాకయ్య, అంజయ్య, యనగందుల మల్లేశ్,ఉపాధ్యాయబృందం భీవనపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి మల్లపాక రవీందర్ గుండ్ల ఆంజనేయులు వాహనం ఉపాధ్యాయుడు పుల్లూరు వెంకన్న, రమాదేవి, మంజుల విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## కారం మిల్లులను ప్రారంభించిన జడ్పీటీసీ

**అడ్డగూడూరు, విశాల భారతి :** అడ్డ గూడూరు మండలం ధర్మారం గ్రామంలో పత్తి స్వరూప సైదులు ఇంట్లో కారం మిల్లును ప్రారంభించిన అడ్డ గూడూరు జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య ఎంపీపీ దర్శనాల అంజయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాద్ పిఎస్పీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు ధర్మారం గ్రామ సర్పంచ్ శీలం జ్యోతి రాములు గ్రామ ఉపసర్పంచ్ మేకల సుజాత జగన్ కలసి కారం మిల్లును ప్రారంభించడం జరిగింది. ధర్మారం గ్రామంలో కారం మిల్లు పెట్టడం వల్ల ప్రజలకు కారం పట్టించుకోవడం చాలా ఈజీగా అవుతుంది ఈ ప్రాజెక్టును స్థాపించిన పత్తి స్వరూప సైదులు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు బిఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి మేకల జగన్ మండల యూత్ అధ్యక్షులు బాలెంలఅరవింద్ మండల ఉపాధ్యక్షులు బాలెంల విద్యాసాగర్ మండల సీనియర్ నాయకులు లాదినేని వెంకన్న రెడ్డి మల్ల యాదయ్య ధర్మారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్‌నేతలు



**మహబూబాబాద్ / కురవి, విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం జగ్యా తండాలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు భూక్య లక్కానాయక్ సతీమణి భద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతు మరణించారు. కందికొండ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణా ఉద్యమ కారుడు బయ్య పున్నయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించారు. విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, బీ.ఆర్.ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ లు మృతుల పార్థివదేహాలకు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్, బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు బాదావత్ రామునాయక్, మాజీ ఎం.పీ.పీ గుడిబోయిన రాంచంద్రయ్య, ఎం.పీ.టీసీ గణేష్, పార్టీ అధ్యక్షులు వెంకట్యా నాయక్, సురేష్, బీ.ఆర్.ఎస్ నాయకులు శంకర్, సురేష్, శక్రు నాయక్, వీరభద్రం, భావుసింగ్, బండి మాదయ్య, వెంకటేశ్వర్లు, ఇస్తారీ, అమీర్, నర్సయ్య, వెంకన్న, జవాహరలాల్ తదితరులు పాల్గొన్నారు.



## రాపోలు ప్రభాకర్ కు ఘనంగా సన్మానం

**దేవరుప్పుల, విశాల భారతి:** మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తోలుత సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సెప్టెంబర్ 05వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అందించే రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు 10 వేల నగదు ను రాష్ట్ర మంత్రులచే హైదరాబాద్ రవీంద్రభారతిలో అందుకున్న రాపోలు ప్రభాకర్ ను అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తన బాధ్యత మరింత పెరిగిందని సర్వీస్ లో ఉన్నంత కాలం విద్యార్థుల అభివృద్ధి కోసం వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని నేను చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు కళాశాల ఉత్తీర్ణతను ప్రతి సంవత్సరం 70 శాతం తీసుకురావడం కళాశాల అధ్యాపకులను క్రమశిక్షణ సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం లాంటి ఇంకా ఎన్నో కళాశాలకు సంబంధించిన అవగాహణ కార్యక్రమాలు నిర్వహించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అందించిందని తను చిన్ననాటి నుండి ఎదుర్కొన్న కష్టాలు జీవితంలో ఒక గొప్ప స్థాయికి రావాలంటే ఎంత కృషి చేయాలో అనే విషయాలను గూర్చి తన లైఫ్ స్టోరీని వివరించారు. పూర్వ విద్యార్థులు కాంట్రాక్ట్ లెక్చరర్ గా ఉండి రెగ్యులరైజ్ అయిన అధ్యాపకులు భాస్కర్ అరుణాకర్ గణేష్ రాధిక హరితకుమారి చైతన్య రహిమునిసా లు కలిసి సుమారుగా 30 వేల రూపాయల విలువ చేసే డిజె మేక్ సెట్ ను కళాశాలకు బహుమతిగా అందించినందుకుగాను వారిని ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవీందర్ శశిధర్ భవాని మహేష్ ఉదయ్ కుమార్ శ్రీనివాస్ సుమ ఆదర్శకుమారి యాదగిరి విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 12 మంది కానిస్టేబుల్స్ కు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి

**ఎస్పీ రాజేంద్రప్రసాద్**

**సూర్యాపేట ,విశాల భారతి :** జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్స్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్స్ 12 మంది కి హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి లభించింది. పదోన్నతి పొందిన సిబ్బంది ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఐపీఎస్ పదోన్నతి పత్రాలను సిబ్బందికి అందించి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతల కు అనుగుణంగా విది నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరినారు. ప్రమోషన్ పొందిన వారిలో బుచ్చయ్య, అర్వపల్లి పిఎస్. శ్రీనివాసులు, సూర్యాపేట టౌన్ పిఎస్. రవి, సూర్యాపేట టౌన్ పిఎస్. సైదులు, సూర్యాపేట టౌన్ పిఎస్. గురు లింగయ్య, మోతె పిఎస్. కె శ్రీనివాస్, మద్దిరాల పిఎస్. బాబర్ అలీ, తుంగతుర్తి పిఎస్. తదితరులు ఉన్నారు. ఎస్పీ వెంట డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు రాజేష్, మహేష్, అడ్మినిస్ట్రేషన్ అధికారి సురేష్ బాబు, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సెక్షన్ సూపర్డెంట్ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ, విశాల భారతి:** సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ మండలం మునగాల ప్రాథమిక వ్యవసాయ సహకార యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా వ్యవసాయ గోదాంను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడాతూ గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు పురుగుమందులు అందజేచే యడమే కాక రైతులు తమ పంటను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున లక్షల రూ.లు బడ్జెట్ కేటాయిస్తున్నామని అన్నారు.ముఖ్య మంత్రి కేసీఆర్ కృషితో నేడు సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నా యన్నారు. సహకార సంఘాలను వాణిజ్యపరంగా కూడా అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అజయ్ కుమార్, సొసైటీ చైర్మన్ కందికంది సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు తొగర్ రమేష్, సర్పంచి చింతకాయలు ఉపేందర్, కోపరేటివ్ జిల్లా డైరెక్టర్ కొండ సైదయ్య, సొసైటీ చైర్మన్ సీతారాములు, టిఆర్ఎస్ నాయకులు ఎలక నరేందర్ రెడ్డి, గన్న నరసింహారావు, లింగారెడ్డి, వీరమ్మ, మాజీ జెడ్పిటిసి కోళ్ల ఉపేందర్, సత్యనారాయణ రెడ్డి, చెన్నా రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో బైక్ మెకానిక్ మృతి



**నడిగూడెం విశాల భారతి:** మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన షేక్ రహీం విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వల్లాపురం గ్రామానికి చెందిన షేక్ రహీం గ్రామంలో బైకు మెకానిక్ గా వాటర్ సర్వీసింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం తమ వృత్తిరీత్యా వాటర్ సర్వీసింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ విద్యుత్ ఘాతంతో మృతి చెందటంతో గ్రామంలో విషాదశాయలు అలుముకున్నాయి.



## ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ దాడిని ఖండించాలి

**మహబూబాబాద్/ కురవి, విశాల భారతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంగారెడ్డి లో అర్ధరాత్రి సమయంలో సంగారెడ్డి ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, సందీప్ ల పైన దాడిని ఖండిస్తూ.. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని గుడి సెంటర్లో ఏ.బీ.వీ.పీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఎస్.ఎఫ్.ఐ డోర్నకల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. ఈ దేశంలో శాస్త్రీయమైన విద్యా విధానం., విద్యార్థులకు అందాలని పోరాడుతున్న ఎస్.ఎఫ్.ఐ సంఘం నాయకుల పై భౌతిక దాడులకు ఏ.బీ.వీ.పీ దాడులను ప్రజాస్వామ్య వాదులు, అభ్యుదయ వాదులు ఖండించాలని కోరారు. నిత్యం విద్యార్థుల సమస్యల పై పోరాడుతున్న ఎస్.ఎఫ్.ఐ విద్యార్థుల వద్ద మన్ననలు పొందుతూ ఉంటే ఓర్వలేక వ్యక్తిగత దాడులకు తెగబడుతున్నరని అన్నారు. భౌతిక దాడికి పాల్పడిన వారి పై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ కురవి మండలం అధ్యక్షులు కొలిపాక వీరేందర్, నాయకులు తరుణ్, నవీన్, మురళి, వాసు, గని, గణేష్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలు పై పోలీసుల సోదా

**వాజేడు, విశాల భారతి:** వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరూరు గ్రామంలో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై సోదా చేస్తుండగా పేరూరు గ్రామానికి చెందిన తొర్రెం కాంతారావు అనే వ్యక్తి ఇంట్లో సుమారు 15 లీటర్ల గుడుంబా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు చతిస్గడ్ రాష్ట్రం నుండి గుడుంబాను తీసుకువచ్చి అమ్ముతుండగా ఎస్సై రమేష్ సిబ్బంది పట్టుకొని అతనిపై కేసు నమోదు చేశారు ఆ వ్యక్తి మళ్ల ఎప్పుడూ గుడుంబా అమ్మకుండా వాజేడు ఎమ్మార్వో ముందు రూ. 50,000 పూచీ కత్తు బైండోవర్ చేశారు. మళ్లీ గుడుంబా అమ్మినా గానీ, అతడి నుండి రూ50 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించడం జరిగింది



గ్రామాలలో ప్రభుత్వం నిషేధించిన గుడుంబా అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# దివ్యాంగులు ప్రభుత్వం చేయూతను వినియోగించుకోవాలి

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట, విశాల భారతి :** దివ్యాంగ విద్యార్థుల పట్ల మానవీయంగా ఆలోచిస్తున్న ప్రభుత్వం దేశం లో ఒక్క బీఆర్ఎస్ మాత్రమే అని సూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల బాధలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.సూర్యాపేట లోని జిల్లా పరిషత్ పాఠశాల లో దివ్యాంగ విద్యార్థినీ, విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి 372 మంది దివ్యాంగ విద్యార్థినీ, విద్యార్థులకు 571 ఉపకరణాలను,100 బస్ పాస్ లను పంపిణీ చేశారు. ట్రై సైకిల్స్ 30, వీల్ చైర్స్ 80, సి.పి చైర్స్ 16, ఉపకరణాలతో పాటు ఇయరింగ్ మిషన్స్, క్యాలిపర్స్, బ్రెయిలీ కిట్లు, వాకర్ స్టిక్స్, రో లెటర్ వంటి ఉపకరణాలను అందజేశారు. వీటితో పాటు రాష్ట్రం లో ఏ మూలకు వెళ్ళినా ఉచితంగా ఉండే పద్ధతుల్లో బస్ పాస్ లను సైతం అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా వివిధ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కారణమేదైనా దివ్యమైన జీవితాన్ని వైకల్యం వెంటాడుతున్న వారి జీవితాలలో రాష్ట్ర ప్రభుత్వం చైతన్యం నింపుతోంది అన్నారు. దివ్యాంగ విద్యార్థుల లో ఆత్మస్థైర్యం నింపి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి అన్ని రంగాల్లో రాణించేలా చర్యలు తీసుకుంటోంది అన్నారు. ఇందులో భాగంగా గానే స్వచ్ఛంద సంస్థల తో కలిసి అండగా ఉన్నామంటూ వారిని అక్కున చేర్చుకుంటూ, దివ్యాంగుల సంక్షేమానికి గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అత్యాధునిక ఉపకరణాల పంపిణీకి నాంది పలికిందన్నారు.శారీరక వైకల్యం అనేది మెరుగైన జీవనానికి అడ్డంకి కాదని, వారికి మరింత తోడ్పాటునందిస్తే ఏదైనా సాధించగలరనే గొప్ప ఉద్దేశంతో కేసీఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగులకు చేయూతనిస్తోంది అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహన్ని సద్వినియోగం చేసుకుని దివ్యాంగ చిన్నారులు తమ జీవితాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి జగదీష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ ప్రియాంక,ఎస్ కె నహీం పాల్గొన్నారు.




## జూనియర్ కాలేజీలో ఓటరు నమోదు కార్యక్రమం

**మహబూబాబాద్, విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఎస్.వి.ఈ.ఈ.పి ప్రోగ్రాం లో భాగంగా 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు ఓటు నమోదు కార్యక్రమం పై సమావేశం ఏర్పాటు చేయడమైనది . ఈ సమావేశానికి గౌరవ శ్రీ డేవిడ్ అడిషనల్ కలెక్టర్, డి.ఆర్.డి.ఓ అధికారి సన్యాసి రావు, మహబూబాబాద్ ఆర్డీవో శ్రీమతి అలివేలు, విచ్చేసి ప్రసంగించారు. ప్రజా స్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకొని మంచి పాలకులను ఎన్నుకునే అవకాశాన్ని కలిగి ఉండాలని, ఓటు విలువ తెలిసి ఎలాంటి ప్రభావాలకు లోను కాకుండా చక్కగా వినియోగించుకోవాలని, మంచి పాలకులను ఎన్నుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయాలని విద్యార్థులకు సూచించారు . విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన కళాశాల విద్యార్థులు లను గుర్తించి ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, నోడల్ ఆఫీసర్ జె స్వాతి, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

**పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

**కోదాడ, విశాల భారతి:** కోదాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ శుక్రవారం హైదరాబాదులోని బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా బీసీ ఉద్యమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో హాస్టల్ విద్యార్థులు, నిరుద్యోగుల, విద్యార్థులకు ఉపకార వేతనాల కోసం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై అనేక సమస్యలపై పోరాడుతూ అనేక సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ నియోజకవర్గంలో ప్రతి సమస్యపై పోరాటం చేస్తున్నానని అన్నారు. బడుగు



బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారు సంక్షేమం కోసం పాటుపడతానని తెలిపారు. గతంలో ఏబీవీపీలో పనిచేశానని అన్ని పార్టీలు బీసీలకు ప్రాధాన్యతని ఇస్తున్న దృష్ట్యా ఉద్యమకారుడుగా తనకు అవకాశం ఇస్తే పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడతానని తెలిపారు.



## మహిళా సమైక్య సంఘాలకు ఓటు హక్కుపై అవగాహన

**తుంగతుర్తి, విశాల భారతి:** మండలం మహిళా సమైక్య సంఘాలకు ఓటర్ అవగాహన సదస్సు భాగంగా మహిళలకు ముగ్గుల పోటీ ప్రారంభించి తహసిల్దార్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ పలు గ్రామంలో ఓటు హక్కు తెలియపరచడానికి ఓటు అవగాహన సదస్సు ద్వారా పలు గ్రామాల మహిళా సంఘాలకు ముగ్గుల పోటీనీ నిర్వహించడం జరిగిందన్నారు. మొదటి బహుమతి వెంపటి గ్రామానికి చెందిన కోరికొప్పుల ఉమారాణి,రెండో బహుమతి సంగ్యం గ్రామం మల్యాల సుజాత,మూడో బహుమతి తూర్పుగూడెం గ్రామం గుండగాని జమున లకు ప్రశంస పత్రం బహుమతులు అందజేయడం జరిగిందన్నారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీప్ సింగ్ నాయక్, ఏపిఎం నరసయ్య గౌడ్, ఏ పి ఓ కృష్ణ,సిసి గడ్డం యాదగిరి,సి ఓ ప్రియారంజన వి.ఓ.ఏలు అంగన్వాడీ టీచర్స్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన వారి కుటుంబాలకు 'వేముల' పరామర్శ

**శాలిగౌరారం, విశాలభారతి:** పెర్కకొండారం గ్రామానికి చెందిన దుబ్బ సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు .అదేవిధంగా పెర్కకొండరాం గ్రామానికి చెందిన శెగ్గం శంకర్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ,తెలంగాణ ఉద్యమకారులు,పెర్క కొండారం గ్రామస్తులు వేముల వీరేశం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బదిలీలు చేపట్టాలని నిరసన

**నడిగూడెం, విశాలభారతి :** తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో దీర్ఘ కాలికంగా ఒకే కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ అధ్యాపకులకు వెంటనే బదిలీలు చేపట్టాలని నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ అధ్యాపకులు ప్లకార్డులను ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే బదిలీల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి అధ్యాపకులు శ్రీధర్, కృష్ణ, వెంకటేశ్వరరావు, ఈశ్వర్, వీరన్న, డాక్టర్ కొల్లు శ్రీనివాస్,రజిత, మదార్, ఉపేందర్ తో పాటు కార్యాలయ సిబ్బంది వెంకటాచారి, అన్వేష్,రాములు పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి

**జిల్లా ఎస్పీ చంద్ర మోహన్**

**తొర్రూర్ /విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా, ఎస్పీ చంద్ర మోహన్ తొర్రూరు, మరిపెడ , దంతాలపల్లి, పెద్ద వంగర పోలీస్ స్టేషన్ లను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిధిలో ను, పరిసరాలను, రికార్డ్స్ ను , సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ అవరణ, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్.హెచ్.వో, లాక్ అప్, మెన్ రెస్ట్ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్



విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు.



# బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

**మహబూబాబాద్, ఇనుగుర్తి, విశాల భారతి:** సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గతంలో ఉన్న పార్టీలకు రాజీనామా చేసి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సుమారు. యాభైమంది కార్యకర్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే శంకర్ నాయక్ స్వయంగా బి.ఆర్.ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సీఎం కేసీఆర్ పథకాలే అందరినీ పార్టీలోకి చేరేలా చేస్తున్నాయని పార్టీలోకి చేరిన అందరినీ కపడుకుంటానని అందరూ సీఎం కెసిఆర్ కి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**జఫర్ గడ్, విశాల భారతి :** సెప్టెంబర్ తొమ్మిదిన కాళోజీ జయంతిని పురస్కరించు కొని నిర్వహించే తెలంగాణ భాషా దినోత్సవం ఆదర్శ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.తెలుగు విభాగం ఉపాధ్యాయులు డాక్టర్ మహేందర్ కట్కూరి భూక్య నరేష్,ఎన్ఎస్ఎస్పీఓ లు డాక్టర్ జానీ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాల్గొన్న ప్రిన్సిపాల్ డి.శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ గర్వించదగిన ప్రజాకవి కాళోజి గొప్ప దర్శనికుడని , తెలంగాణ కవులకు ఆదర్శ ప్రాయుడని తెలియజేశారు. విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో చదువు కున్నప్పటికిని తెలంగాణ భాష,యాసలను మార్చి పోకూడదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి తెలంగాణ భాష యాసలకు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందన్నారు.తెలుగు రాష్ట్రాలు విడిపోయిన ప్పటికిని తెలుగు భాషా విస్తృతి తెలంగాణ భాషా ప్రాధాన్యత పెరిగిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మాతృభాషల ప్రాధాన్యత పెరగడంలో బాగంగా నేడు తెలంగాణ భాష యాసల సంస్కృతులకు ప్రత్యేక గుర్తింపు కలిగిందన్నారు. తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినందుకు ఎన్ఎస్ఎస్ విభాగం తెలుగు విభాగాలను అభినందించా రు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శ్రీమంతుడు యూట్యూబ్‌లో రికార్డ్

సూపర్ స్టార్ మహేష్ బాబు హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'శ్రీమంతుడు' 8 సంవత్సరాల క్రితం 2015లో విడుదలై భారీ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై కొరటాల శివ దర్శకత్వం వహించిన శ్రీమంతుడు బాక్సాఫీస్ వద్ద నాన్-బాహుబలి హిట్‌గా నిలిచింది. శ్రీమంతుడు ఇప్పుడు మరో అరుదైన ఘనత సాధించింది. యూట్యూబ్‌లో 200 M+ వ్యూస్ సాధించిన తొలి తెలుగు సినిమాగా రికార్డ్ సృష్టించింది. యూట్యూబ్‌లో హయ్యస్ట్ వ్యూస్ తో పాటు అత్యధికంగా ఇష్టపడిన తెలుగు చిత్రంగా నిలిచింది. శ్రీమంతుడు గ్రామ దత్తత నేపథ్యంలో అలరించిన చిత్రం. తండ్రి జన్మించిన గ్రామాన్ని దత్తత తీసుకున్న ఆదర్శవంతమైన యువకుడి కథ. ఈ సినిమా గ్రామాల ప్రాముఖ్యతను, మానవీయ విలువలను నేర్పుతుంది. మైత్రీ మూవీ మేకర్స్‌కు తొలి ప్రొడక్షన్ వెంచర్ గా గుర్తింపు తెచ్చుకున్న ఈ చిత్రంలో శృతి హాసన్ హీరోయిన్. మైత్రీ మూవీ మేకర్స్ ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న మంచి సినిమాలతో టాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థగా ఉన్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ చిత్రానికి చాలా అవార్డులు వచ్చాయి.



# `సౌండ్ పార్టీ` ఫస్ట్ లిరికల్

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం 1గా రూపొందుతోన్న చిత్రం `సౌండ్ పార్టీ`. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటిస్తున్నారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. జయ శంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు. ఈ చిత్రం టీజర్ ఇప్పటికే విడుదలై టాలీవుడ్ లో గట్టిగానే సౌండ్ చేసింది. ఇక ఇటీవల ఈ చిత్రం నుండి `మని మని మని మనీ దీని ముఖములు సోమెనీ` అనే లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేశారు. ప్రజంట్ ఈ సాంగ్ యూట్యూబ్ లో వైరల్ అవుతోంది. డబ్బు ప్రాధాన్యత గురించి యువ రచయిత పూర్ణచారి ప్రజంట్ ట్రెండ్ కి కనెక్టయ్యే విధంగా పాట రాయగా మోహిత్ రెహమానిక్ దానికి తగ్గట్టుగా మాంచి బీట్ తో కంపోజ్ చేశారు. యూట్యూబ్ లో వైరల్ అవుతోన్న ఈ సాంగ్ మంచి వ్యూస్ తో రీల్స్ తో హల్ చల్ చేస్తోంది. ఫస్ట్ లిరికల్ తోనే మంచి బజ్ క్రియేట్ చేసిన `సౌండ్ పార్టీ ` చిత్రం ఇటు ఇండస్ట్రీలో అటు ఆడియన్స్ లో రీ సౌండ్ సృష్టించడం ఖాయం అనడంలో సందేహం లేదు. శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంటోన్న ఈ చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ అధినేత రవి పోలిశెట్టి మాట్లాడుతూ...``ఎప్పుడైతే మా `సౌండ్ పార్టీ` చిత్రం టీజర్ విడుదలైందో అప్పటి నుంచి మా `సౌండ్ పార్టీ` చిత్రానికి మంచి మంచి బజ్ వచ్చింది. ముఖ్యంగా టీజర్ లో వీజే సన్నీ, శివన్నారాయణ చెప్పిన డైలాగ్స్ తో సినిమాలో ఎలాంటి హ్యూమర్ ఉండబోతుందో అర్థమవుతోంది. ఇక ఇటీవల రిలీజ్ అయిన `సౌండ్ పార్టీ` టైటిల్ ట్రాక్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ప్రస్తుతం పాటలు సినిమాకు ఎంత ప్లస్ అవుతున్నాయో, సినిమాను పబ్లిక్ లోకి ఏ విధంగా తీసుకెళ్తున్నాయో చూస్తున్నాం. ఈ తరుణంలో మా సినిమా నుండి రిలీజైన ఫస్ట్ లిరికల్ సాంగ్ కి మంచి రెస్పాన్స్ రావడం ఎంతో సంతోషంగా ఉంది. త్వరలో మిగతా పాటలు రిలీజ్ చేయనున్నాం. మా సంగీత దర్శకుడు మోహిత్ రెహమానిక్ అద్భుతమైన పాటలతో పాటు సినిమాను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లే విధంగా బ్యాక్ గ్రౌండ్ స్కోరు చేశారు. అలాగే సమర్పకుడు జయ శంకర్ , దర్శకుడు సంజయ్ శేరి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేస్తున్నారు" అన్నారు.



# జిగేల్ డ్రెస్సింగ్ లో జాన్వీ

బాలీవుడ్ బ్యూటీ జాన్వీకి స్పెషల్ గా పరిచయం అవసరం లేదు. శ్రీదేవి కూతురిగా సినిమాల్లోకి రాకముందు నుంచీ పరిచయమే. ఆ హోదాలోనే ఇండస్ట్రీలోనే అడుగుపెట్టింది. జాన్వీ తన సినీ కెరీర్ మొదలుపెట్టి ఐదేళ్లు అవుతోంది. అయితే, ఇప్పటి వరకు చెప్పుకోదగిన హిట్ మాత్రం అందుకోలేకపోయింది. తాజాగా, ఈ బ్యూటీ 'బవాల్'అనే మూవీలో నటించింది. ఈ మూవీలో ఆమెకు జోడిగా వరుణ్ ధావన్ నటించారు. సాజిద్ నడియద్ వాలా నిర్మించిన ఈ సినిమాకి, నితేశ్ తివారి దర్శకత్వం వహించాడు. డైరెక్ట్ గా ఓటీటీలో విడుదల కాగా, బాగానే ఆకట్టుకుంది. దక్షిణాదిన కూడా సత్తా చాటేందుకు ట్రై చేస్తోంది. కాగా, సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ చురుకుగా ఉంటుంది. ఈ క్రమంలో ఆమె తాజాగా ఓ వీడియో విడుదల చేసింది. ఆ వీడియోలో ఆమె వివిధ రంగుల దుస్తుల్లో మెరిసిపోయింది. అన్నీ జిగేల్ జిగేల్ మనే దస్తులు కావడం విశేషం. ఈ వీడియో ఫ్యాన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఒక్కో రంగు డ్రెస్ లో ఒక్కోలా ముస్తాబై, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం. ఇక, ఈ బ్యూటీ తెలుగులో దేవర మూవీతో గ్రాండ్ గా లాంచ్ కాబోతోంది. తెలుగులో మొదటి సినిమానే ఆమెకు ఎన్టీఆర్ తో కలిసి నటించే అవకాశం రావడం విశేషం. ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నాడు. ఈ మూవీలో జాన్వీ లుక్ ని గతంలోనే రివీల్ చేశారు. ఈ మూవీలో ఆమె డీగ్లామర్ లుక్ లో కనిపిస్తుందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, మరో వైపు ఈ బ్యూటీ తమిళంలోనూ అడుగుపెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఓ సినిమా ఒకే అయినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.బ్యాలెన్స్డ్ గా అటు తెలుగులోనూ, ఇటు తమిళంలోనూ తన కెరీర్ ని కంటిన్యూ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వరసగా, రెండు హిట్లు పడితే, ఇక దక్షిణాదిన జాన్వీ కెరీర్ కి ఎలాంటి డోకా లేదనే చెప్పొచ్చు.



# హాట్ ఫోటో షూట్స్ తో కియారా

ఎంఎస్ ధోనీ సినిమాతో బాలీవుడ్ లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కియారా అద్వానీ. ఈ అమ్మడు తెలుగు లో భరత్ అనే నేను మరియు వినయ విధేయ రామ సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా ల్లో భరత్ అనే నేను మంచి విజయాన్ని సొంతం చేసుకోగా వినయ విధేయ రామ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. మరో వైపు బాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ఈ అమ్మడు హీరోయిన్ గా అక్కడ ఏడాదికి రెండు మూడు సినిమాలు వస్తూనే ఉన్నాయి. పెళ్లి తర్వాత కూడా కెరీర్ ఏమాత్రం జోరు తగ్గలేదు. ఈమె జోరు టాలీవుడ్ లో కూడా కంటిన్యూ అవుతోంది. రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న గేమ్ ఛేంజర్ సినిమా లో నటిస్తోంది. ఇంత బిజీగా ఉన్న కియారా అద్వానీ అందాల ఆరబోత విషయంలో తనకు తానే సాటి అన్నట్లుగా హాట్ ఫోటో షూట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. మోడలింగ్ లో ఈ అమ్మడి సందడి అంతా ఇంతా కాదు. ఇక ఈ అమ్మడు కవర్ పేజీ ఫోటో స్టిల్స్ ఆహా ఓహో అన్నట్లుగా ఉంటాయి అనడంలో కూడా సందేహం లేదు. తాజాగా ఈ ఫోటోతో ఫ్యాన్స్ మతి పోగొట్టినంత పని చేసింది. బ్లాక్ పాయింట్ తో బ్లూ జీన్స్ టాప్ తో క్లీ వేజ్ షో చేస్తూ మతి పోగొట్టింది. టైట్ జీన్స్ తో ఈ అమ్మడి అందాల ఆరబోత కు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. ఒక వైపు సినిమా ల్లో అందాల ఆరబోత చేస్తూ మరో వైపు ఇలా సోషల్ మీడియాలో అందాల విందు చేస్తూ తెగ హడావిడి చేస్తోంది.

# 'రూల్స్ రంజన్' ట్రైలర్ రిలీజ్



సుప్రసిద్ధ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణ లో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి నిర్మిస్తున్న చిత్రం 'రూల్స్ రంజన్'. కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. రింకు కుక్రెజ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలకు, ప్రచార చిత్రాలను అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా సినిమా ట్రైలర్ ను విడుదల చేసింది చిత్ర బృందం. 'రూల్స్ రంజన్' ట్రైలర్ ను ఈరోజు (సెప్టెంబర్ 8) ఉదయం 11:22 గంటలకు విడుదల చేశారు. ట్రైలర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది. ఈ సినిమా 100 శాతం వినోదం గ్యారెంటీ అనే నమ్మకం కలిగిస్తోంది. నాయకానాయికల మధ్య సన్నివేశాలు కూడా హాస్యంతో కూడి మెప్పిస్తున్నాయి. ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. అసలు రూల్స్ రంజన్, పబ్ రంజన్ గా ఎందుకు మారాడు? మందు వల్ల అతని ప్రేమకి, స్నేహానికి వచ్చిన సమస్య ఏంటి? అతని ప్రేమ ఫలించిందా? అనే ఉత్కంఠను రేకెత్తిస్తూ సినిమా చూడాలనే ఆసక్తిని రెట్టింపు చేస్తోంది ట్రైలర్. అమ్రిష్ గణేష్ పాటలలోనే కాదు నేపథ్య సంగీతంలో కూడా తన ప్రతిభ కనబరుస్తున్నారు. అలాగే ట్రైలర్ లో విజువల్స్, నిర్మాణ విలువలు బాగున్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.